
Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 20.04.2012, శుక్రవారం
సంపుటి : 31 సంచిక : 46
పేజీలు : 12, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
రవి చిన్నపిల్లల ఆసుపత్రి
RICH HOSPITALS
పొగతోట, నెల్లూరు. A.P. ఫోన్: 2328562, 2326228 (ఎమర్జెన్సీ)
➢ తెల్లరేషను కార్డు కలిగినవారికి 'ఆరోగ్యశ్రీ' పథకం క్రింద సూచింపబడిన అన్ని రకముల చిన్నపిల్లల వ్యాధులకు పూర్తి ఉచితంగా కార్పొరేట్ వైద్య సౌకర్యం అందించబడుతున్న చిన్నపిల్లల ఆసుపత్రి.
టెలి మెడిసిన్ విభాగము

Tele Medicine Centre
డా॥ టి.రవికుమార్, M.D. (Paed.), D.C.H.
డైరెక్టర్ & చీఫ్ కన్సల్టెంట్, రిచ్ హాస్పిటల్స్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వముచే రెఫరల్ హాస్పిటల్‌గా గుర్తింపు పొందిన వైద్య సంస్థ

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com

## స్పందించని 'ఆత్మ'
## 'క్యాప్టన్' మౌనరాగం



తాను ప్రజానాయకుడిని కావాలనే ఏకైక లక్ష్యంతో తన రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలనే ధృఢమైన సంకల్పంతో దాదాపు మూడు దశాబ్దాలు ఎండనకా, వాననకా, రాత్రనకా, పగలనకా ఊరూవాడా తిరిగి దీనావస్థలో వున్న కాంగ్రెస్‌పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చి మరణశయ్యపై నుండి మంగళవేదికపై కూర్చోబెట్టిన ఘనత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డిది. ముప్పై సంవత్సరాల అలుపెరగని ఆయన కష్టం, తాను నమ్మిన ప్రజలు ఆయనకు ఇచ్చిన వరం ముఖ్యమంత్రి పదవి.

ఏ కష్టం పడకుండానే, ఎండలో తిరక్కుండానే, ప్రజలతో నేరుగా సంబంధాలు నెరపకుండానే ఏ.సి. రూముల్లో కూర్చునే... డాక్టర్ రాజశేఖరరెడ్డితో సమానంగా నెంబర్ టూగా ఆయనతో పాటు, ఆయనతో సమాంతరంగా ప్రభుత్వ పాలనావ్యవహారాలలో భాగం పంచుకున్న వ్యక్తి డాక్టర్ కె.వి.పి.రామచంద్రరావు.

మహానేత వై.యస్ చెప్పినట్లుగా ఆయన శరీరం అయితే కె.వి.పి ఆత్మ. ఆయనది దేహం అయితే ఈయనది నీడ. హృదయం ఆయనది ఊపిరి కెవిపిది. ఇది ఎవరు అవునన్నా కాదన్నా గతించిన చరిత్ర. కొన్ని వేలమంది అధికారులు, లక్షలాది మంది రాజకీయ నాయకులు, కార్యకర్తలు, కోట్లాదిమంది తెలుగుప్రజలు తమ కళ్లతో వీక్షించిన అక్షర "సత్యం". ఇప్పుడు శరీరంలేదు కాని ఆత్మ వుంది. ఆ దేహంలేదు కాని నీడ వుంది. ఆ హృదయం లేదు కాని ఊపిరి వుంది. అనేక సందర్భాల్లో రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ డా॥వై.యస్‌తో తనకున్న అనుబంధాన్ని ఆవిష్కరించాడు. డాక్టర్ రాజశేఖరరెడ్డిలో వున్న మంచిచెడులను విశ్లేషించాడు. ఎంతోమంది అనర్హులను దగ్గర తీసేవాడని, అపాత్రదానాలు ఎక్కువగా చేసేవాడని, నమ్ముజాలని వ్యక్తులను కూడా

(మిగతా 10వ పేజీలో)

## నెల్లూరుకి 'టి.యస్.ఆర్'
## 'మేడమ్' చెప్తే ఓకే



తాను చేసే ప్రతి పనిలోనూ, వేసే ప్రతి అడుగులోనూ తనదైన ముద్రను కోరుకునే అరుదైనవ్యక్తి డా॥ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి. కళారంగం, సేవారంగం, సాహితీరంగం, వ్యాపార రంగం, ఆధ్యాత్మిక రంగం, వీటన్నిటికీ తోడుగా రాజకీయరంగంలో తన మార్గాన్ని తనే క్రియేట్ చేసుకుని, సుబ్బరామిరెడ్డి అంటే ఒక వ్యక్తికాదు ఒక శక్తి అని నిరూపించుకున్న అసామాన్య ప్రస్థానం ఆయనది. దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా వార్తలలో నాను తున్న వ్యక్తి ఆయన. ఇది అందరికీ సాధ్యంకాదు.

ఇంతకాలం ప్రజలలో తన ఇమేజికి చెరగనిముద్ర వేసు కుంటూ ముందుకు సాగడమంటే ఆషామాషీకాదు. కాని అది సాధించి చూపించాడు. రాష్ట్ర రాజకీయాలలో తనది గల్లీస్థాయి కాదని అందరికీ అర్థమయ్యేలా "ఢిల్లీ" కేంద్రంగా శ్రీకారం చుట్టాడు. గ్రామస్థాయిలోని విలేజ్ ప్రెసిడెంట్ నుండి అత్యున్నతస్థానంలో వున్న భారతదేశ ప్రెసిడెంట్ వరకు తన ఉనికిని తెలియజేయగలిగే సత్తా వున్న వ్యక్తి ఆయన.

ఇప్పటివరకూ విశాఖపట్నం కేంద్రంగా తన రాజకీయ జీవితానికి బాటలు వేసుకున్న ఆయన ఇప్పుడు తన స్వంతజిల్లా నెల్లూరుపై దృష్టిపెట్టాడు. వై.యస్.ఆర్.కాంగ్రెస్‌పార్టీకి మద్దతుగా తన పార్లమెంటు సభ్యత్వానికి మేకపాటి రాజమోహన్‌రెడ్డి రాజీనామా చేయడంతో ఇప్పుడు నెల్లూరు పార్లమెంటు సీటుకి కాంగ్రెస్ పార్టీ పక్షాన పోటీచేసే "మగాడి"కోసం పార్టీ వేటలో వుంది. తనకు అవకాశం ఇస్తే పోటీచేసి గెలుస్తానని నెల్లూరు రూరల్ శాసనసభ్యుడు ఆనం వివేకానందరెడ్డి రంకెలు వేస్తున్నప్పటికీ ఆయన వైపు పార్టీ మొగ్గుచూపడంలేదు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ వర్సెస్ జగన్ మధ్య పోరులా కాకుండా వ్యక్తి వర్సెస్

(మిగతా 10వ పేజీలో)

## అక్కడ ఫేవర్
## ఇక్కడ ఫీవర్

**మద్యం మాఫియా విషయంలో ఓవైపు హైకోర్టు ఎ.సి.బి.కి అనుకూలంగా ప్రభుత్వానికి చీవాట్లు పెట్టగా, మరోవైపు ఈ మంటలు జిల్లాకు కూడా వ్యాపించాయి.**

మద్యం ముసుగులో దాక్కున్న బడానేతలను ముసుగు తొలగించి బయటకులాగే పనిలో తన సత్తాచూపడానికి ప్రయత్నించిన శ్రీనివాస రెడ్డిని రాత్రికిరాత్రి బదిలీ చేసేసి దర్యాప్తును పక్కదారి పట్టించాలని ప్రయత్నించిన రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు చీవాట్లు వేసింది. రాత్రికిరాత్రే ఆయన్ని ఎందుకు బదిలీ చేయవలసివచ్చిందో వివరణ కోరుతూ ఈ నెల 27వ తేదీలోగా ఈ విషయంపై స్పష్టతతో కోర్టుకు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ పరిణామం అధికారయంత్రాంగంలో సంతోషాన్ని కలిగించగా, మరోవైపు నెల్లూరుజిల్లాలో సైతం మద్యం వ్యాపారం సాగించే "అపరిచితుల"ను బయటకు లాగే పనిలో ఎసిబి పావులు కదిపింది. ఎసిబి అధికారులకు కోర్టు ఫేవర్‌చేస్తే వారు జిల్లాలోని నేతలకు ఫీవర్ తెప్పిస్తున్నారు.

ఎసిబి చీఫ్ భూపతిబాబు విషయాన్ని ప్రిస్టేజియస్‌గా తీసుకున్నాడనే అనిపిస్తోంది. పీసీసీ అధ్యక్షుడు బొత్స సత్యనారాయణ పరగణాలలో తెల్లరేషన్‌కార్డుదారులే మద్యం సామ్రాజ్యపు బినామీఓనర్లుగా చెలామణీ అవుతున్నారని తేలింది. ప్రజల్లో వున్న అభిప్రాయం కూడా అదే. నియం ముకుతాడు వేయాలనుకుందీ ఆయనకే. "తీగలాగితే డొంక కదిలిందన్నట్లు" కేంద్రం వేసిన మొట్టికాయతో సి.యం, కొత్తకోటకు స్థానభ్రంశం కలిగించగలిగాడేకానీ, మద్యం సిండికేట్‌లపైన, ఎక్సైజ్ అధికారులపైన జరిగిన దాడులను

(మిగతా 10వ పేజీలో)

ఆహ్వానము



పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు గారి
కాంశ్య విగ్రహ ఆవిష్కరణ
తేది: ఏప్రియల్ 22, 2012, ఆదివారం సా॥ 6.05 ని॥లకు శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్ర ప్రాంగణం, నెల్లూరు.

:: విశిష్ట అతిథులు ::


శ్రీ ఆనం వివేకానందరెడ్డి


శ్రీ ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి


శ్రీ బి.శ్రీధర్, ఐ.ఏ.ఎస్.


శ్రీ బి.రామిరెడ్డి


శ్రీ టి.యస్.ఆర్.ఆంజనేయులు

విగ్రహదాత, ఆవిష్కర్త


శ్రీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి


ఈ సందర్భంగా చిన్నారి కళాకారులచే ఘంటసాల మధురస్మృతులతో
స్వర నీరాజనం
అందరూ ఆహ్వానితులే...
- విగ్రహకమిటీ

PDF Compressor Free Version



# నెల్లూరు కబుర్లు

## ఆర్థికమంత్రి పర్యటన



రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ నెల 21వతేదీ నుండి 30వతేదీ మధ్య పలు తేదీలలో జిల్లాలో జరిగే ప్రజాపథం కార్యక్రమాలలో పాల్గొననున్నారు. 21వ తేదీ సంగం మండలంలోని అన్నారెడ్డిపాలెం, దువ్వూరు, మర్రిపాడు, 22వ తేదీ చేజర్ల మండలంలోని మాము డూరు, ఆదూరుపల్లి, చేజర్లలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు. మళ్లీ 25వ తేదీ మర్రిపాడు మండలంలో కంపసముద్రం, చినమాచనూరు, మర్రిపాడు, 26వ తేదీ అనంతసాగరం మండలంలోని బొమ్మవరం, పాతలపల్లి, ముస్తాపురం, వరికుంటపాడు, అనంతసాగరం, 27వ తేదీ దుత్తలూరు మండలంలోని నందిపాడు, భైరవరం, దుత్తలూరు, నర్రవాడలలో జరిగే ప్రజాపథంలో పాల్గొం టారు. 28వ తేదీ ఏఎస్‌పేట మండలంలోని గుంపర్ల పాడు, కావలియడవల్లి, శ్రీకొలను, ఏ.ఎస్.పేట, 29వ తేదీ కొండాపురం మండలంలోని కొమ్మి, కొండాపురం, యర్రబల్లి, గరిమెనపెంట, 30వ తేదీ ఆత్మకూరు మండ లంలోని వారంపేట, బోయిలసిరివెళ్ల, వెంకట్రావుపల్లి, ఆత్మకూరు, సువ్వూరుపాడు, మహిమలూరులలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు.

## బదిలీకి బ్రేక్



నెల్లూరు నగర ఓఎస్డీగా వివాదరహితుడిగా, సమర్థుడిగా పేరుతెచ్చుకున్న డి.నరసింహ కిషోర్ కొత్తగూడెం ఓఎస్డీగా బదిలీ అయ్యారు. అంతలోనే ఆయన బదిలీని రద్దుచేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. త్వరలో ఆయనకు ప్రమోషన్ రానుండడంతో బదిలీని రద్దు చేస్తున్నట్లు తెలుస్తుంది. 2011 సెప్టెంబర్‌లో ఆయన నగర ఓఎస్డీగా వచ్చారు. పోలీసుశాఖకు సవాల్ విసిరిన పలు కేసులను విజయ వంతంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

## బాల కోటయ్యకు కులపదవి



ముదిరాజ్ జిల్లా సేవా సంఘం అధ్యక్షుడిగా బాల కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఇంతకుముందు ఈయన మన పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి ఇప్పుడు తెలుగుదేశంలో వున్నారు. డి.బాపూజీ, వి.వెంకటరమణ, కె.వి.చలం, ఎం.హరీష్, బి.శ్రీనివాసులు, పి.శ్రీనివాసులు, వి.రమేష్, జి.ప్రతాప్‌కుమార్, రాజారమేష్, బి.రవి, గండిపాటి రఘురామయ్య, ఉల్లా శరత్‌కుమార్, బి.రమేష్‌బాబు, గండి రఘురామయ్య, జి.అంకబాబు, వెంకటేశ్వర్లు, సుధాకర్, హరిబాబులను కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు.

## కళాకారులపై కేసులొద్దు!

**- డ్యాన్స్‌మాస్టర్లు**

తమపై అక్రమకేసులు బనాయించకుండా చర్యలు తీసుకోవాలని డ్యాన్స్‌మాస్టర్లు ఈ నెల 14వ తేదీన నెల్లూరులో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల శ్రీరామనవమి ఉత్సవా లలో కళా ప్రదర్శనలకు వెళుతున్న తమను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసారని, రికార్డింగ్‌డ్యాన్స్‌లు చేసుకుంటూ బ్రతకాల్సిన ఖర్మ తమకు పట్టలేదని వారు వాపోయారు. ఈ విషయమై స్పందించిన మంత్రి వెంటనే ఎస్పీతో మాట్లాడారు. కళాకారు లను చిన్నచూపు చూడొద్దని ఎస్పీని మంత్రి కోరారు. అలాగే కళాకారులు మంగళవారం ఎస్పీ బి.వి.రమణకుమార్‌ను కలిసి ఈ విషయమై వినతిపత్రం అందజేశారు.

## అర్జీదారులతో నిండుగా కలెక్టరేట్, డిపిఓ



ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, ఎస్పీ బి.వి.రమణకుమార్

సోమవారం ప్రజావిజ్ఞప్తుల దినం మూలంగా నెల్లూరులోని కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయాలు కిటకిటలాడాయి. జిల్లా నలుమూలల నుండి ప్రజలు వచ్చి కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులకు తమ సమస్యలను విన్నవించుకున్నారు. కలెక్టర్ బి.శ్రీధర్ స్వయంగా ప్రజల నుండి అర్జీలు తీసుకుని వారి సమస్యలను ఎంతో ఓపికగా విన్నారు. జాయింట్‌కలెక్టర్ సౌరభ్‌గౌర్, డిఆర్‌ఓ బి.రామిరెడ్డి, జడ్పీ సిఇఓ వీరభద్రం, ఇతర అధికారులు కూడా ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాల్‌లో ఎస్పీ బి.వి. రమణకుమార్ ప్రజలనుండి స్వయంగా అర్జీలు స్వీకరించారు. వారి బాధలు విన్నారు. ట్రైనీ ఐపిఎస్ అధికారి రాహుల్‌దేవ్‌శర్మ, ఏఎస్పీ చంద్రశేఖర్, ఓఎస్‌డి నరసింహకిషోర్, డిఎస్పీలు, సిఐలు కూడా ఇక్కడవుండి ప్రజల నుండి అర్జీలు తీసుకున్నారు.

## సరికొత్త అందాలతో... నాజ్ జ్యూయలరీ





'నాజ్' షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు ఆనం వివేకా, ముంగమూరు, భానుశ్రీ

నెల్లూరులోని ఆచారివీధిలో సరికొత్త సొగసులతో నిర్మించిన న్యూ ఆంధ్రా జ్యూయలరీ షోరూంను సోమ వారం నెల్లూరు రూరల్ శాసనసభ్యులు ఆనం వివేకానందరెడ్డి ప్రారంభించారు. ఈ షోరూంలో వివాహాగ్యాలరీని నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేకా మాట్లాడుతూ న్యూ ఆంధ్రా జ్యూయలరీ నిర్వాహకులు తనకెప్పటినుండో తెలుసని, వారి మనసుల్లాగే వారమ్మే బంగారం కూడా స్వచ్ఛంగా వుంటుందన్నారు. ఎంతో అందంగా ఈ షోరూంను నిర్మించి, నెల్లూరు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీమేయర్ ఎస్.భానుశ్రీ, నాజ్ జ్యూయలరీ అధినేతలు అనిత్‌జైన్, లలిత్‌జైన్, నిఖిల్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

నిన్నటివరకు న్యూఆంధ్రా జ్యూవెలరీగా ప్రసిద్ధిచెందిన ఈ సంస్థ ఇప్పుడు "నాజ్"గా అవతరించి కొత్తహంగులతో నెల్లూరీయులకు సేవలు అందించనుంది.

## డాక్టర్ జగదీష్‌కు "సమ్మిట్" ఆహ్వానం



నెల్లూరీయులు నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్నేటివ్స్ డైరెక్టర్ డా॥జగదీష్‌కు "ఇండియా విండ్ ఎనర్జి సమ్మిట్"లో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. విండ్‌ఫార్మ్ కో-ఆపరేషన్స్ మరియు ఆఫ్‌షోర్ విండ్ ఫార్మ్‌లపై తన పరిశోధనలను ఈనెల 19,20 తేదీలలో చెన్నైలోని హిల్టన్ చెన్నై హోటల్‌లో జరిగే సమ్మిట్‌లో ఆయన సమర్పిస్తారు. అంతర్జాతీయ, జాతీయ పత్రికలలో, సదస్సులలో 130కి పైగా పరిశోధనాపత్రాలు ప్రచురితమై వున్న విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ జగదీష్, ప్రత్యామ్నాయ ఇంధన వనరులు, అప్రోప్రియేట్ టెక్నాలజీలలో విశిష్ట కృషిచేసిన ఆయన ఇప్పటి వరకు 30దేశాలలో జరిగిన అంతర్జాతీయ వైజ్ఞానిక సదస్సులలో పాల్గొని తన పరిశోధనలను సమర్పించి వున్నారు. ఆయన ప్రతిష్టాత్మక మార్గరెట్ నోబుల్‌ఫౌండేషన్, సీటెల్, అమెరికా అవార్డులతో పాటు 15జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకొని వున్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు



జిల్లాలో అగ్నిమాపక వారోత్సవాలను ఈ నెల 14వ తేదీన జిల్లా అగ్నిమాపక కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎ.సి.నాగేశ్వరరావు ప్రారం భించారు. ఈ నెల 20దాకా ఈ వారోత్సవాలను నిర్వహిం చారు. ప్రారంభోత్సవ కార్యక్ర మంలో అగ్నిమాపక శాఖాధి కారి జి.శ్రీనివాసులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నగరంలో ఫైరింజన్‌లతో ర్యాలీ నిర్వహించారు.

## ఆదిశంకర జయంత్యుత్సవాలు



నెల్లూరు ట్రంకురోడ్డులో గల టివియస్ కళ్యాణసదన్‌లో ఈనెల 26 నుంచి 30 వరకు శ్రీ పినాకినీ విద్యాపీఠము నేతృత్వంలో శ్రీ జగద్గురు ఆదిశంకర జయంత్యుత్సవములు జరుపనున్నట్లు పీఠం అధ్యక్షులు స్వయంపాకుల శ్రీనివాసులు, కార్యదర్శి దూబగుంట ప్రభాకరరావులు తెలి పారు. 26న ఒంగోలుకు చెందిన డా॥ములుకుట్ల బ్రాహ్మణ్య శర్మ "శివానందలహరి", విజయవాడకు చెందిన డా॥దరిమెళ్ళ అచ్యుత శేషగిరి సోమయాజులశర్మ 27న గీతాభాష్యము, 28న సూత్రభాష్యము, పొన్నూరుకు చెందిన డా॥వేదాల సీతారామాచార్యులు 29న శంకరభగవత్పాదులు ప్రస్థాన త్రయము-మాయా వివరణ, 30న శంకరభగవత్పాదులు పరతత్త్వ నిర్ణయముల గురించి ఉపన్యసిస్తారని వారు తెలిపారు. అంతేకాక ప్రతిరోజు ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ పూర్ణవార రుద్రాభిషేకములు, వేదపారాయణలు, భాష్యప్రవచనములు జరుగుతాయని తెలిపారు.

## ప్రజాపథం పచ్చిమోసం



కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

అధికార పార్టీ చేపట్టిన ప్రజాపథం పచ్చిమోసమని వైయస్సార్ సీపీ నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈనెల 16న నెల్లూరు పొదలకూరురోడ్డులో ఆయన చేపట్టిన వైఎస్సార్ ఆత్మపథం ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలో అస్తవ్యస్థ దుర్మార్గపు పరిపాలన కొనసాగుతుందని కరెంటుకోత, చార్జీలమోత, ఆకాశన్నంటుతున్న ధరల వాతతో సామాన్యుని జీవితం దుర్భరంగా మారిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్సార్ సీపీ నాయకులు కె.వి.రాఘవ రెడ్డి, పి.నరేష్‌యాదవ్ మొదలగువారు పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి 'మారుతి ఎర్టిగా'



మారుతిసుజుకీ కంపెనీ 'మారుతి ఎర్టిగా' పేరుతో మరో అధునాతన కారును మార్కెట్‌లోకి విడుదల చేసింది. సోమ వారం నెల్లూరులోని భార్గవి ఆటోమొబైల్ షోరూంలో జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మొదటి వినియోగదారునికి ఈ కారు తాళాలు అందించారు. మొత్తం ఏడు ఆకర్షణీయమైన రంగుల్లో 'మారుతి ఎర్టిగా' వినియోగ దారులకు అందుబాటులోకి వచ్చాయి. కార్యక్రమంలో భార్గవి ఆటోమొబైల్స్ అధినేతలు కొండా బలరామిరెడ్డి, కొండా నిరంజన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ విజయోత్సవవేడుక

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నెల్లూరు, మినీబైపాస్‌రోడ్డులోని పార్టీ కార్యా లయం వద్ద భారీగా బాణాసంచా కాల్చి విజయోత్సవ వేడుకలను నిర్వహించారు.

దేశంలో కాంగ్రెస్ పతనావస్థకు కౌంట్‌డౌన్ మొదలైందన డానికి ఢిల్లీ ఫలితాలే పెద్ద ఉదాహరణ అని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్నాటి ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు. ఈ విజయోత్సవ వేడుకలలో ఆ పార్టీ నాయకులు మిడతల రమేష్, మండ్ల ఈశ్వరయ్య, మొగరాల సురేష్, శ్రీనివాసులు, నరసింహాలు నాయుడు, రాజేష్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

PDF Compressor Free Version



# సీఎం ఎందుకొద్దన్నట్లు?



నెల్లూరు లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయాలని ఆనం వివేకానందరెడ్డి తెగ ఉత్సాహం చూపించాడు. కాకపోతే ఖర్చంతా పార్టీ పెడితే రంగంలోకి దిగాలనుకున్నాడు. కాని నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విషయంలో వివేకా పేరును స్వయంగా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డే వ్యతిరేకించినట్లు సమాచారం. ఆయన లోక్‌సభ అభ్యర్థిగా డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి వైపు మొగ్గు చూపించాడు.

వివేకా పేరును కిరణ్ వ్యతిరేకించడానికి ఆయనంటే ఇష్టం లేకనో, ఆయనను ఢిల్లీకి పోకుండా అడ్డుకోవాలనో కాదు. వివేకాను బరిలోకి దింపితే ఖర్చు మొత్తం పార్టీ భరించాలి. దానిని సిఎమ్మే సమకూర్చాలి. లోక్‌సభ ఎన్నికలంటే దాదాపు 30కోట్లపైనే ఖర్చు. కిరణ్ అంత డబ్బును తెచ్చిపెట్టే సమర్థుడు కాదు. అదే సుబ్బరామిరెడ్డి అయితే డబ్బుకు ఇబ్బంది లేదు. కిరణ్ ఒక్క రూపాయి తెచ్చి పెట్టాల్సిన అవసరంలేదు. ఇక జిల్లాలో అనేక రాజకీయ ఈక్వేషన్స్‌ను దృష్టిలో వుంచుకుని కూడా 'కిరణ్' వివేకాకి నో చెప్పినట్లు గుసగుసలు.

# వైయస్సార్సీలో అంతర్యుద్ధం

## పదవులొకరికి... పనొకరికి!





నూటముప్పైఏళ్ల వయసున్న కాంగ్రెస్‌లో గ్రూపులు సహజం. 30ఏళ్ల ప్రస్థానం సాగించిన తెలుగుదేశంలో వర్గకుమ్ములాటలు సర్వసాధారణం. కాని ఇటీవలే మొదటి బర్త్‌డేను ఘనంగా జరుపుకున్న వైయస్సార్ కాంగ్రెస్‌లోనూ నాయకుల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుతుండడం ఆశ్చర్యం కలిగించే విషయం.

నెల్లూరుజిల్లాకు సంబంధించి ఆ పార్టీలో వర్గవిభేదాలు తరచూ వెలుగు చూస్తున్నాయి. కావలికి ఇన్‌ఛార్జ్‌గా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని నియమించడంతో, ఆ పార్టీలో అతనికంటే ముందు చేరిన కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్‌లోకి పోవడం తెలిసిందే!

ఇక జగన్ వెంట మొదటే వెళ్లిన బ్యాచ్‌లో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పి.అనిల్ కుమార్‌యాదవ్‌లున్నారు. నెల్లూరు రూరల్ ఒకరు, నగరం ఒకరు పంచుకుని పార్టీ కార్యక్రమాలు నిర్వహించారు. మొదట కాంగ్రెస్‌లోవుండి తెలుగుదేశంలోకి జంప్ చేసి, అటు నుండి 2009లో ప్రజారాజ్యంలోకి దూకి, ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్‌లోకి వచ్చిన ఆనం వెంకటరమణారెడ్డి మొన్నటిదాకా రూరల్ నియోజకవర్గ రాజకీయాలలో వేలు పెడుతూ వచ్చాడు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి పోటీగా టిక్కెట్ రేస్‌లో నిలిచాడు. కాని కోటంరెడ్డి రూరల్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఈ పరిస్థితుల్లో ఆనం వెంకటరమణారెడ్డిని నగరానికి పార్టీ కన్వీనర్‌గా నియమించడం కలకలం రేపుతుంది. ఈ సీటు మీద అనిల్‌కుమార్ ఎన్నో ఆశలు పెట్టుకుని వున్నాడు. అనిల్‌కు పోటీగా ఇప్పటికే స్టార్ అజీజ్ రంగంలో వున్నాడు. ఇప్పుడు కొత్తగా ఆనం వెంకటరమణారెడ్డికి కన్వీనర్ బాధ్యతలప్పగించారు. ఈయనకు పదవి రావడం వెనుక మేకపాటిసోదరుల హస్తముంది. ఆనం వెంకటరమణారెడ్డిని కన్వీనర్ చేయడంతో కోటంరెడ్డి, అనిల్ అనుచరులలో తీవ్ర అసంతృప్తి రేగుతున్నట్లు తెలుస్తుంది.

# తెలుగుదేశం పిలుస్తోంది...

# రా... తిరిగి రా...!

- కంభంకు బంపర్ ఆఫర్ ఇస్తున్న తెలుగుతమ్ముళ్లు
- సీటిస్తే పోటీ చెయ్... లేకుంటే వచ్చేసెయ్
- కాంగ్రెస్ టిక్కెట్ రాకుంటే మళ్లీ జంపింగ్ సూచనలు



"గోరింక గూటికే చేరావు చిలక" అనే పాట రాజకీయ నాయకులకు బాగా సరిపోతుంటుంది. ఒకపార్టీ పద్ధతికి, ఒకపార్టీ సంస్కృతికి అలవాటుపడినవాళ్లు మరోపార్టీలోకి పోయి ఇమడాలంటే కష్టం. సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో పనిచేసిన నాయకుడు వున్నట్లుండి తెలుగుదేశంలోకో... ఇంకో ప్రాంతీయపార్టీలోకో వస్తే, అతని పరిస్థితి చెరువులో నుండి బావిలోకి వచ్చినట్లుగా వుంటుంది. కాంగ్రెస్‌లో ఎవరికి వాళ్లే రాజులు. కాని ప్రాంతీయపార్టీలకు ఒకేరాజు వుంటారు. మిగతావాళ్లంతా సేవకులే!

అలాగే సుదీర్ఘకాలం ప్రాంతీయపార్టీలలో వున్న నాయకులు ఒక్కసారిగా కాంగ్రెస్‌లో చేరినా, అంత తొందరగా ఆ సంస్కృతికి అలవాటు పడలేరు. దీనికి ఉదాహరణే మాజీఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి. ఉదయగిరిలో తెలుగుదేశంపార్టీ అంటే నాయకుడిగా గుర్తొచ్చేది కంభం విజయరామిరెడ్డే! 1984నుండి కూడా తెలుగుదేశంలో అంతగా పాతుకుపోయాడు.

అలాంటి నాయకుడు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరాడు. దీనిని ఉదయగిరి నియోజకవర్గంలో ఆయన అనుచరులు కూడా జీర్ణించుకోలేకపోయారు. దాదాపు 30ఏళ్లపాటు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు, ఒక్కసారిగా కాంగ్రెస్‌లోకి పోవడాన్ని ఎవరూ హర్షించరు. కంభం విషయంలో కూడా అదే జరిగింది. కాంగ్రెస్‌లోకి ఆయన ఒక్కడే వెళ్లాడుగాని, కేడర్ వెళ్లలేదు.

ఉదయగిరికి మేకపాటి రాజీనామా ఆమోదంతో ఉపఎన్నికలొచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా కంభం విజయరామిరెడ్డి అనే ప్రచారం జరిగింది. ఆయనకు గనుక కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వకపోతే ఆయనను తిరిగి తెలుగుదేశంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం నాయకులు ఈమేరకు కంభంతో మంతనాలు సాగిస్తున్నారు. తెలుగుదేశంలోకి వస్తే మేం మీవెంటే వుంటాం... అభ్యర్థి బొల్లినేని రామారావు అయినా మీ నాయకత్వంలోనే పార్టీకి పనిచేస్తామని ఆయన మీద ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది. ఉదయగిరి నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, బొల్లినేని రామారావులతో కూడా మాట్లాడి కంభంను తిరిగి తెలుగుదేశంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు.

## చేజారుతున్న మరోచేప



నెల్లూరు నగరంలో ఆనం అనుచరులు ఒక్కొక్కరుగా చేజారుతున్నారు. ఇప్పటికే సంక్రాంతి కళ్యాణ్ తట్టాబుట్టా సర్దుకోగా, బాలాజీనగర్‌లో కాంగ్రెస్‌కు గట్టి నాయకుడిగా వున్న కర్తం ప్రతాప్‌రెడ్డి కూడా వైయస్సార్‌కాంగ్రెస్‌లోకి చేరేందుకు సిద్ధపడ్డట్లు సమాచారం. ఈమేరకు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డిలతో ఆయన మాట్లాడినట్లు తెలుస్తుంది. ఒకప్పుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి శిష్యుడిగా వున్న ప్రతాప్ 2006లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికలలో ఆనం పక్కన చేరాడు. అప్పటినుండి ఆనం శిబిరంలోనే నమ్మకస్థుడిగా వుంటున్నాడు.

## మిల్లుల్లో ధాన్యం... కళ్లల్లో ఆనందం!





ఎప్పుడూ లేనివిధంగా ఈ సంవత్సరం రైతులు ఎంతో ఆనందంగా వున్నారు. తాము పండించిన పంటకు తగిన ప్రతిఫలం దక్కిందని, తమ కష్టానికి నాలుగుకాసులు వచ్చాయని సంబరపడుతున్నారు.

జిల్లాలో ఇంతవరకు లక్షమెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించారు. వాస్తవంగా అయితే ప్రతి సంవత్సరం అధికారులు, మిల్లర్లు కలిసి రైతులను నిలువునా ముంచుతూ వచ్చారు. అధికారులు తూతూమంత్రంగా ధాన్యం కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేసేవాళ్లు. వాటిద్వారా పెద్దగా ధాన్యం కొనడం వుండదు. ధాన్యం అమ్మడానికి వచ్చిన రైతులను నానాఇబ్బందులు పెట్టేవాళ్లు. దీంతో రైతులు చేసేదేమీలేక దళారులకే ధాన్యాన్ని అమ్ముకుని ఒట్టిచేతులతో ఇంటికెళ్లేవాళ్లు.

కాని ఈ సంవత్సరం కలెక్టర్ బి.శ్రీధర్, జాయింట్ కలెక్టర్ సౌరభ్‌గౌర్‌లు రైతులవద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో చాలా పట్టుదలతో వ్యవహరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ధాన్యాన్ని కొనేలా మిల్లర్లను ఆదేశించారు. ఒక్కో మిల్లర్‌కు టార్గెట్‌ను కేటాయించారు. పుట్టికి 11వేల రూపాయలు మద్దతుధర వుంటే, దళారులు 8వేలకే కొనాలని చూసారు. కాని ఈసారి దళారుల ఆటలు సాగలేదు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దే తమ ధాన్యాన్ని అమ్ముకుని తమ కష్టానికి సరైన ప్రతిఫలం పొందారు. దళారులయితే ధరను తగ్గించడమే కాదు, తరకలు, తరుగు పేరుతో ధాన్యాన్ని ఎక్కువ మోతాదులో తీసుకుంటారు. కాని ధాన్యం కేంద్రాలలో అలాంటి మోసాలేవీ జరగలేదు. అప్పటికప్పుడు రైతులకు చెక్కులు ఇచ్చేసారు. ప్రతి సంవత్సరం ధాన్యం కొనుగోలు ఇదే రీతిలో నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

# వేసుకో చుక్కలు... తప్పుతాయి పోలియో చిక్కులు!



## చైతన్యమే ఆయుధం

ఏ సమస్యకైనా పరిష్కారం చైతన్యంతోనే లభిస్తుంది. సమాజంలో నెలకొన్న రుగ్మతలన్నింటికీ అదే సమాధానం చెబుతుంది. ఒకప్పుడు ఎయిడ్స్ వ్యాధి ప్రపంచాన్నే వణికించింది. ఎయిడ్స్ పేరు వింటే భయం... ఎయిడ్స్ రోగిని చూస్తే వణుకు... అంతటి భయానక వ్యాధిపై ఈరోజు ప్రజలలో వచ్చిన చైతన్యమే విజయం సాధించింది. సమాజం అటువంటి విజయాన్నే మరొకటి సొంతం చేసుకుంది. అదే పోలియోను తరిమికొట్టడం. ఎయిడ్స్, క్యాన్సర్ వంటి వ్యాధులు తాత్కాలికంగా బాధించి మనిషిని శాశ్వతంగా తీసుకెళతాయి. కాని పోలియో జీవితాంతం వెన్నంటే వుండి శాశ్వతంగా బాధిస్తుంది. అంతటి శత్రువుపై ప్రపంచం విజయం సాధించడం విశేషం.

ఆదివారం నెల్లూరులో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పక్కన ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్.

## ప్రభాతం

సైనిక, నియంతృత్వ దేశాలలో తిరుగుబాట్లను చూస్తున్నాం. సైనిక పాలనను ప్రజలు ఎక్కువకాలం సహించలేరు. కాబట్టే సైనికపాలన ఏ దేశంలోనూ శాశ్వతం కాదు. ఇక నియంతల పాలన మంచిదికాదు. ప్రజలు నియంతరాజ్యంలో స్వేచ్ఛను అనుభవించలేరు. స్వేచ్ఛకోసం ఏదో ఒకరోజు తిరుగుబాటు చేయక తప్పదు. ఇప్పుడు లెబనాన్, ఈజిప్ట్, లిబియా, యెమన్ వంటి దేశాలలో నియంతలకు వ్యతిరేకంగా వచ్చిన తిరుగుబాట్లు ఈ కోవలోవే!

సైనిక, నియంత, కమ్యూనిజం వంటి పరిపాలనా పద్ధతుల్లోకన్నింటి కంటే కూడా ప్రజాస్వామ్యయుత పరిపాలన ఎంతో ఉత్తమమైందని ప్రపంచ మేధావులంతా చెప్పారు. కాబట్టే ప్రపంచంలో మెజార్టీ దేశాలు ఈరోజు ప్రజాస్వామ్య బాటనే అనుసరిస్తున్నాయి. అయితే ప్రజాస్వామ్యం మంచిదేగాని, భారతదేశంలో వున్న అతిప్రజాస్వామ్య వ్యవస్థ అంత మంచిది కాదనిపిస్తుంది.

భారతదేశంలో వున్నది అతిప్రజాస్వామ్య వ్యవస్థ అని చాలామంది మేధావులు అభిప్రాయపడుతుంటారు. ఈ అతిప్రజాస్వామ్యం ఎన్నో అనర్థాలను తెచ్చిపెడుతుంది. సైనిక, నియంతృత్వ పాలనపై తిరుగుబాట్లు వస్తున్నట్లే భారతదేశంలోను అతిప్రజాస్వామ్య విధానాలపై ఏదో ఒక రోజు తిరుగుబాటు తప్పదనిపిస్తుంది. మన దేశంలో ప్రభుత్వానికి, ప్రజలకు, ప్రభుత్వానికి వ్యవస్థలకు మధ్య అప్పుడప్పుడు సంఘర్షణలు తలెత్తుతూనే వున్నాయి. అధికారంలో వుంటున్న రాజకీయపార్టీలు ఓట్ల బ్యాంకుల కోసం వేస్తున్న ఎత్తుగడలు ప్రభుత్వాలకు వ్యవస్థలకు మధ్య దూరాన్ని పెంచుతున్నాయి.

ఇటీవల ఒరిస్సాలో కొరాక అనే ఎమ్మెల్యేను మావోయిస్టులు కిడ్నాప్ చేసారు. ఎమ్మెల్యేను విడిపించాలంటే జైలులో ఖైదీలుగా వున్న తమవారిని విడుదల చేయాలంటూ మావోయిస్టు ప్రతినిధులు ప్రభుత్వానికి ఒక లిస్టు పంపించారు. ఆ లిస్టులో 38మంది పోలీసులను చంపిన అతికిరాతక మావోయిస్టు నేత పేరు కూడా వుంది. ఒరిస్సా పోలీసులంతా దీనిపై మండిపడ్డారు. 38మంది పోలీసుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదిని ఎలా విడుదల చేస్తారంటూ పోలీసులు మండిపడడంతో ఒరిస్సా ప్రభుత్వం ఆ ఒక్క మావోయిస్టు విడుదలకు అంగీకరించలేదు. అదేగనుక ఒరిస్సా ప్రభుత్వం ఆ మావోయిస్టు విడుదలకు అంగీకరించివుంటే పోలీసుల్లో నైతిక స్థైర్యం దెబ్బతినేది. ఏదాక్రమించి తీవ్రవాదులను పట్టుకోవాలనే కసి పోతుంది. మావోయిస్టుల తోలికి సెం పోకుంటే మా తోలికి వాళ్ళు రారు కదా... మా ప్రాణాలెందుకు పోగొట్టుకోవాలనే ఉదాసీనత పెరుగుతుంది. పోలీసులు ఇంత నిర్లిప్తతకు గురైతే తీవ్రవాదుల తుపాకీగుళ్ళకు ముందుగా బలయ్యేది రాజకీయనాయకులే.


ఒక్క మావోయిస్టు విడుదల విషయంలోనే ఒరిస్సా పోలీసులు ఇంత తీవ్రంగా స్పందిస్తే, ఇక ముంబైదాడుల విషయంలో, పార్లమెంట్‌పై దాడుల కేసులో నిందితుల గురించి భారతప్రభుత్వం చూపిస్తున్న ఉదారవైఖరి పట్ల భారత జాతి యావత్ పోలీసువ్యవస్థ గానీ ఇంకెంత ఆగ్రహంతో వుండాలి. ముంబైదాడులకు పాల్పడి 200మందిని కిరాతకంగా పొట్టనబెట్టుకున్న పాక్ ఉగ్రవాది కసబ్ ను మేపడానికి ప్రభుత్వం ఇంతవరకు 28కోట్లు ఖర్చుపెట్టింది. కోర్టు ఈ రాక్షసుడికి ఉరిశిక్ష ఖరారు చేసినా కేంద్రప్రభుత్వం మాత్రం కోట్లు ఖర్చుపెట్టి ఈ కసాయిని మేపుతుంది. మరి ఈ కిరాతకుడి చేతిలో బలైన అమరుల కుటుంబాలు ఈ దృశ్యం చూసి ఏమనుకుంటాయి? దేశం కోసం పోరాడిన వాళ్ళేమో ఈ లోకంలో లేకుండా పోయారు. ఈ దేశంమీద దాడిచేసిన వాడు మాత్రం జైలులో హాయిగా గడుపుతున్నాడు. పార్లమెంట్‌పై దాడి విషయంలోనూ ఇదే పరిస్థితి. పార్లమెంట్‌పై దాడి చేసిన నిందితులకు న్యాయస్థానం ఉరిశిక్ష విధించినా, కేంద్రప్రభుత్వం దానిని అమలు చేయడానికి సీమమేషాలు లెక్కిస్తుంది. దీంతో పాలకులకు సిగ్గులేకున్నా మాకు సిగ్గుండదంటూ పార్లమెంట్‌పై దాడిలో ఉగ్రవాదుల చర్యను తమ ప్రాణాలొడ్డి ఎదుర్కొన్న అమరవీరుల కుటుంబ సభ్యులు ప్రభుత్వం తమకిచ్చిన శౌర్యపతకాలను ఆ ప్రభుత్వ పెద్దల ముఖానే విసిరికొట్టారు. ఈ కేసులో నిందితులకు శిక్ష అమలు చేసేంతవరకు ఆ పతకాలను తీసుకోబోమంటూ కుండ బద్దలు కొట్టారు.

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో నూ మద్యం సిండికేట్ల వ్యవహారంలో ప్రభుత్వానికి పోలీసువ్యవస్థకు మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఏర్పడింది. మద్యం సిండికేట్లపై నిజాయితీగా దర్యాప్తు జరుపుతున్న ఏసీబీ అధికారి శ్రీనివాసరెడ్డిని ప్రభుత్వం బదిలీచేసింది. మద్యం మాఫియాపై విచారణకు ఆదేశించింది ప్రభుత్వమే. నిజాయితీగా పనిచేసి విజృంభించినందుకు బదిలీ చేసేదీ ప్రభుత్వమే. ఈ తరహాలో ప్రభుత్వంతో ఏసీబీ అధికారులు రాబోయేవే తల్చుకోడానికి సిద్ధపడ్డారు. ఇక దేశానికి గుండెకాయలాంటి సైనికవ్యవస్థ సైతం మన ప్రభుత్వాల మీద అసంతృప్తిలోనే వుంటుంది. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టే సైనికుల త్యాగాలను పరిపాలకులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం పణంగా పెడుతున్నారు. పాలకులు తమ ఓట్ల బ్యాంకులను నింపుకోవడానికి ప్రయత్నిస్తున్నారు తప్పితే దేశ రక్షణకు అవసరమైన ఆయుధాలను సైనికవ్యవస్థకు అధునాతన ఆయుధాలు సమకూర్చడానికి ప్రయత్నించరు.

మన పాలనావ్యవస్థ పట్ల ఇన్ని విధాలుగా అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఏదో ఒకరోజు ఈ అతిప్రజాస్వామ్య విధానాలపై తిరుగుబాటు తప్పదనిపిస్తుంది.

దేశ ఆయువుపట్టు భద్రతా వ్యవస్థ నుండి భారత ప్రధాని పేషీవరకు ఇలాంటి గూఢచారి వ్యవస్థలతో పాటు గ్రామస్థాయిలో పనిచేసే పోలీసుశాఖలో స్థితం సమన్వయలోపంతో భద్రతవ్యవస్థే "అభద్రత"లో వుంటుందనే భావన సామాన్యులకు సైతం కలుగక మానదు.

### అభద్రతతో "భద్రత"



నియంతృత్వపాలన సాగుతున్న దేశాలలో తిరుగుబాట్లు సహజం. అయితే భారతదేశంలో కొనసాగుతున్న అతిప్రజాస్వామ్య వ్యవస్థకూడా అంత మంచిది కాదనిపిస్తుంది. సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడంలో, దేశ సమగ్రతను కాపాడడంలో పాలకుల వైఫల్యం పెరుగుతోంది ఇందుకు కారణం.

---

### అధికారులతో ఆడుకుంటున్నారు

అధికారంలో వున్నప్పుడు రాజకీయనాయకులు ప్రభుత్వంలోనున్న అధికారులతో ఆడుకుంటున్నారు. మన దేశంలో ఇలాంటి చాలా కారణాలు కొంతకాలంగా వారిని బాగా ప్రశాంతంగా పనిచేయనివ్వడం లేదు. మన పాలకులు. సివిల్ జేడీ లక్ష్మీనారాయణ, కోల్లా శ్రీనివాసరెడ్డిలాంటివాళ్లు ఏరి ప్రతికలు. మద్యం సిండికేట్ల దాడులతో ముగిసిందని అనిపిస్తున్నాడు శ్రీనివాసరెడ్డి పాలకులంతా తెలుసు. కానీ ఇలాంటి అధికారిని బదిలీచేసిన తప్పుపట్టింది ప్రభుత్వం.

- వాస్తు రామచంద్ర, నెల్లూరు

### సులభ్‌కాంప్లెక్స్‌లు కట్టండి

నెల్లూరు నగరంలో కొన్ని చోట్ల మాత్రమే సులభ్‌కాంప్లెక్సులున్నాయి. ట్రంకురోడ్డులో ఒక సులభ్‌కాంప్లెక్స్ నిర్మించాలని నెల్లూరు కార్పొరేషన్ వాళ్లు పట్టించుకోవాలి. సులభ్‌కాంప్లెక్స్‌లు లేకపోవడం వల్ల బహిరంగ ప్రదేశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లుగా వాడుకుంటున్నారు. పారిశుధ్యం లోపిస్తుంది.

- జి.వి.కెర్, నెల్లూరు

### ఇవి వేషాలు కావు!

"ఏమిట్రా ఈ వేషాలు?" అన్నాడు ఒకాయన తన స్నేహితునితో. ఇవి వేషాలు కావు మిత్రుడు అన్నారు మిత్రుడు. మంత్రులు ఎందుకు వేషాలు వేసుకున్నారు? ప్రజలకు ముఖాలు చూపలేక. ప్రజలకు ముఖాలు ఎందుకు చూపలేరు? ఇసుక, ఎర్రచందనం, మద్యం సిండికేట్లు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అవినీతి అక్రమాలతో కోట్ల రూపాయలు దండుకున్నారు. ప్రజలు తమ ముఖాలపై ఉమ్మేస్తారని మైకుల్లో ఊదరగొట్టినా అక్రమాలు ప్రజలకు తెలిసిపోయాయి. ప్రజలకు మా ముఖాలు చూపలేక ముసుగులు వేసుకున్నాము అన్నారు. మంత్రులు.

- మద్దూరు చెంచురాఘవ, నెల్లూరు

---

### అంతర్ జాతీయం

● సరిహద్దు భద్రతా దళాలకు విస్తృతాధికారాలు కల్పించాలన్న కేంద్రం ప్రతిపాదనను గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడీ వ్యతిరేకించారు. బీఎస్ఎఫ్‌కు అపరిమితమైన అధికారాలు అప్పగించటం రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన ప్రధానికి రాసిన ఓ లేఖలో పేర్కొన్నారు.

● బీహార్‌ను సీఎం నితీష్‌కుమార్ అభివృద్ధి పథంలో నడుపుతున్నారని శివసేన అధినేత బాల్‌ఠాక్రే ప్రశంసించారు.

● అమెరికాలో తరచూ భారతీయులకు అవమానాలు జరుగుతూనే వున్నాయి. ఇటీవల న్యూయార్క్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్‌ను రెండుగంటలపాటు నిర్బంధించారు. దీనిపై భారత విదేశాంగ శాఖ మండిపడింది. అమెరికా దీనిపై క్షమాపణలు చెప్పింది.

● అంతర్గత భద్రత సమస్యల్ని ఎదుర్కోవాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలేనని ప్రధాని మన్మోహన్‌సింగ్ స్పష్టం చేసారు. సోమవారం ముఖ్యమంత్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర భద్రతాబలగాలు కలిసి భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు.

● ప్రపంచబ్యాంకు కొత్త అధ్యక్షుడిగా కొరియన్-అమెరికన్ జిమ్‌యాంగ్ కిమ్‌ను ఎంపిక చేశారు. అమెరికా అధ్యక్షుడు ఒబామా ఆయన పేరును ప్రతిపాదించారు.

● సైనికదళాల్లో అవినీతికి పాల్పడే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని రక్షణశాఖ మంత్రి ఏ.కె.ఆంటోని హెచ్చరించారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సైనిక కమాండర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత లబ్ధికోసం అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పాలని ఆయన కోరారు.

● రాజకీయనేతలను, ఉన్నతాధికారులను రాయితీలపై బాజ్‌యాత్రకు పంపే విధానాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. వీరికి కల్పించే అర్హులకు మాత్రమే హజ్‌యాత్ర రాయితీల కల్పించాలని ప్రభుత్వానికి సూచించింది.

● ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో వరుసగా రెండోసారి కూడా బీజేపీ జయకేతనం ఎగురవేసింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి షీలాదీక్షిత్ మూడుగా విభజించినా ఆమె పాచిక పారలేదు. ఉత్తర, తూర్పు డీఎంసీలతో పాటు దక్షిణ డీఎంసీను కూడా బీజేపీయే కైవసం చేసుకుంది.

### వార్త వ్యాఖ్య

| | | |
|---|---|---|
| వార్త | :- | ఏ ముహూర్తాన సీఎంనయ్యానో... అన్నీ సమస్యలే! - కిరణ్ |
| వ్యాఖ్య | :- | రోశయ్యా దిగిన రోజే సీఎం అయ్యారు... అంటే దుర్ముహూర్తమే కదా! |
| వార్త | :- | రాజకీయాల్లో ఇమడలేకపోతున్నా - మంత్రి డి.యల్. |
| వ్యాఖ్య | :- | మీరే ఇమడలేకుంటే ఎవరు మాత్రం ఇమడగలరు? |
| వార్త | :- | హిందూ సంప్రదాయాలను తప్పుదారి పట్టిస్తున్నారు. - శ్రీ స్వరూపానందేంద్రస్వామీజీ. |
| వ్యాఖ్య | :- | అలా చేస్తున్నది దొంగ బాబాలు, స్వాములేగా కదా! |
| వార్త | :- | ఢిల్లీ ఆదేశాలకు బోల్తోనే రాష్ట్ర పరిపాలన. - జగన్. |
| వ్యాఖ్య | :- | కేంద్ర పాలన కూడా అంతే...! |
| వార్త | :- | మళ్లీ రాజకీయాల్లోకి వస్తా - మోహన్‌బాబు. |
| వ్యాఖ్య | :- | ఏం వినుమదామనే...? |
| వార్త | :- | కాంగ్రెస్‌తోనే దళితుల అభివృద్ధి - బొత్స. |
| వ్యాఖ్య | :- | మద్యం సిండికేట్ల అభివృద్ధి కూడా! |
| వార్త | :- | రాష్ట్రపతి పదవి బి.సి.లకు కేటాయించాలి. - ఆర్.కృష్ణయ్య. |
| వ్యాఖ్య | :- | రాష్ట్రపతి పదవి ప్రతి కులానికి వచ్చేలా రొటేషన్ పద్ధతిలో ఇవ్వాలి! |
| వార్త | :- | అధికారం కోసం ఆత్మహత్యలు వద్దు - కిరణ్‌రెడ్డి. |
| వ్యాఖ్య | :- | కేవలం వారా మందు తాగి పదుకోమంటారా? |
| వార్త | :- | బాగుపడాలంటే ఏం చేద్దాం. - రాష్ట్ర కాంగ్రెస్ పరిస్థితిపై అధిష్టానం ఆందోళన. |
| వ్యాఖ్య | :- | హోమాలు, యాగాలు చేయించండి. |
| వార్త | :- | రాజకీయాలు భ్రష్టుపట్టిపోయాయి - బాబూమోహన్. |
| వ్యాఖ్య | :- | మరి సినిమా రంగంలోనూ కలకలం చేసుకుంటున్నారా? |
| వార్త | :- | పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం సాధించాలి - కేశవ్ ఖరేస్. |
| వ్యాఖ్య | :- | కాంగ్రెస్ ఒప్పుకొని ఆ విషయంలో ముందుంది. |

# యథా పిల్లలు... తథా అయ్యోర్లు

పాఠశాలలకు రాని విద్యార్థులు కొందరు. హాజరు పట్టీ పరిమితమయ్యేవారు మరికొందరు. మధ్యాహ్న భోజనపథకానికి తలవసంగా హాజరయ్యేవారు ఇంకొందరు. [illegible]


## బినామీ సొసైటీలు

[illegible]

# అసాంఘికానికి అడ్డాలు...


# రహదారి డాబాలు

[illegible]



[illegible]

## శెట్టిగుంటరోడ్డులో వెంగమాంబ దేవాలయం




[illegible]

## పేరుకు ఇనాం.. పన్నుకు ఎగనాం!

[illegible]

# ఇటుక బట్టీల క్రింద ఇంకిపోయిన బాల్యం



[illegible]

డాక్టర్ విష్ణుస్వరూప్‌రెడ్డి ఆధ్వర్యంలో

# స్వర్ణభారత్‌లో ఉచిత ఇఎన్‌టి వైద్యశిబిరం




ఈనెల 22వ తేదీ ఆదివారం వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో నారపరెడ్డి కోదండరామిరెడ్డి గారి జ్ఞాపకార్థం చెవి, ముక్కు, గొంతు సమస్యలున్న వారికి ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నారు. నెల్లూరుజిల్లాకు చెందిన వైద్యులు డాక్టర్ నారపరెడ్డి విష్ణుస్వరూప్‌రెడ్డి నేతృత్వంలో ఈ శిబిరం జరుగనుంది. తన తండ్రి నారపరెడ్డి కోదండరామరెడ్డి స్మృత్యంకంగా ఆయన ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. బీజేపీ జాతీయ నాయకులు యం.వెంకయ్యనాయుడు ఈ శిబిరాన్ని ప్రారంభిస్తారు. స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఐ.దీపావెంకట్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు. డాక్టర్ విష్ణుస్వరూప్‌తో పాటు డాక్టర్ ఎన్.రాజశేఖరం, డాక్టర్ కృష్ణచైతన్యలు కూడా పాల్గొని తమ సేవలు అందిస్తారు.

పుట్టుకతో చెవిటి వారైన 2సంవత్సరాలలోపు పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డు కలిగివున్న వారికి వినికిడి పరీక్ష నిర్వహించి, ఆరులక్షల యాభైవేల ఖర్చుతో కూడిన కాక్లియార్ ఇంప్లాట్ సర్జరీ ఉచితంగా నిర్వహించి వినికిడి, మాటలు వచ్చేటట్లు చేస్తారని, కావున ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని అలాగే పాత కేసు రికార్డులు, ఎక్స్‌రేలు ఉన్నా తీసుకొనిరావాలని స్వర్ణభారత్‌ట్రస్ట్ సిఇఓ ఒక ప్రకటనలో తెలిపారు.



## నా కొద్దు... నాకూ వద్దు!

### ఎంపీ సీటుపై 'దేశం'లో అయిష్టత



పిలిచి పిల్లనిస్తానంటే ఎవరన్నా కాదంటారా? అనే సామెత ఒకటుంది. కాని జిల్లా తెలుగుదేశం పార్టీలో మాత్రం ఆ పరిస్థితే వుంది. పిలిచి సీటిస్తామంటుంటే మాకొద్దు గాక వద్దని అంటున్నారు ఆ పార్టీ నాయకులు. ఏ ఎన్నికలలోనూ తెలుగుదేశం పార్టీలో ఈ పరిస్థితి లేదు. ఒక్కో సీటు కోసం నలుగురైదుగురు నాయకులు పోటీలు పడ్డ సందర్భాలున్నాయి.

కాని ఇప్పుడే బతిమిలాడి భంగపడుతున్నా కూడా నాయకులు మా కొద్దంటే వద్దంటున్నారు. నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి ఎంపిక కోసం తెలుగుదేశం అధిష్టానం తీవ్రంగానే కసరత్తు చేస్తుంది. మొదట వంటేరు వేణుగోపాలరెడ్డినే అభ్యర్థి అనుకున్నారు. ఆ విధంగా డిసైడైపోయారు. అయితే మరో రెండేళ్లలోనే లోక్‌సభ ఎన్నికలు వుండడంతో ఆయన ఈ ఎన్నికలపై ఆసక్తి చూపలేదు. దీనికి కారణం... ఇప్పుడు ఎన్నికల గోదాలోకి దిగితే ఖర్చు వాచిపోతుంది. రెండేళ్ల తర్వాత మళ్లీ ఎన్నికలొస్తాయి. అప్పుడు ఖర్చు ఇంకా పెరుగుతుంది. అదీగాక ఉపఎన్నికలలో తెలుగుదేశం గెలుస్తుందనేది మాటికి ఒక్క శాతం కూడా నమ్మకం లేదు. ఓ పక్క ఇది తెలుసుకుని కూడా పోటీ చేయడం ఎందుకనే ఉద్దేశ్యంతో వంటేరు డ్రాప్ అయ్యాడు. బి.సిల నుండి బీద మస్తాన్‌రావును ప్రతిపాదిస్తే, ఆయన కూడా నిరాకరిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో తాజాగా వైస్రాయ్ హోటల్ అధినేత పర్వతరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బంధువు పేరును పరిశీలనలోకి తెచ్చారు. లోక్‌సభ అభ్యర్థిని ఎంపికచేసే సరికి చంద్రబాబుకు తలప్రాణం తోకలోకి రావచ్చు.

# మజ్జిగ చలివేంద్రం



చలివేంద్రంను ప్రారంభిస్తున్న రాచపాలెం రఘు

పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15వ తేదీ నెల్లూరులోని కొత్తహాలు సెంటర్‌లో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని కార్మిక శాఖ సహాయ కమీషనర్ రాచపాలెం రఘు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్‌రాజు, టూరుబిండి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, సన్నబోయిన సురేష్‌యాదవ్, ఎస్.ప్రభాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.


# ఆటో 'బాషా'



ప్రజాపథంలో భాగంగా నెల్లూరు రోడ్లపై ఆటో నడుపుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి

కార్యరూపం దాలుస్తున్న

# "సుబ్బరామిరెడ్డి వరాలు"



**నెల్లూరులో 10కోట్లతో ఏ.సి. ఆడిటోరియం నిర్మిస్తాను... 2కోట్ల రూపాయలతో బస్సు ప్రయాణీకులకు నీడ కల్పించేందుకు బస్‌షెల్టర్స్ కట్టిస్తాను... మరో 2కోట్లతో నెల్లూరులో వివిధ ఆసుపత్రులకు వచ్చే వ్యాధిగ్రస్తుల బంధువుల వసతికోసం వసతి భవనం నిర్మిస్తాను... 2011 అక్టోబర్ 12వ తేదీన నెల్లూరులో అధునాతనంగా నిర్మించిన ఎస్2(రాఘవ సినీ కాంప్లెక్స్) ప్రారంభోత్సవసభలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు, కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి నెల్లూరీయులకు ఇచ్చినవరాలు! సాధారణంగా రాజకీయ రంగంలోవున్న వారి మాటలు నీటిమూటలవుతుంటాయి. కాని టిక్కవరపు సుబ్బరామిరెడ్డి మాటలు కోటలుగా నిర్మితమవుతుంటాయి.**

నాడు ఇచ్చిన హామీ మేరకు టీయస్ఆర్ తన వరాలను ఆచరణలో పెట్టడానికి శ్రీకారం చుట్టారు. నెల్లూరులోని కస్తూరిదేవి స్కూల్ ప్రాంగణంలో 900మంది ప్రేక్షకులు కూర్చునే విధంగా శ్రీ కస్తూరిదేవి విద్యాలయం, టి.సుబ్బరామిరెడ్డి లలితకళాపరిషత్ ఏ.సి. ఆడిటోరియాన్ని అతి సుందరంగా నిర్మించి కస్తూరిదేవి స్కూల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు అంకితం చేయనున్నారు. మే6వ తేదీన దీనికి శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేసారు. సుబ్బరామిరెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పితాని సత్యనారాయణ, కొండ్రు మురళీమోహన్, శాసనసభ్యులు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, సినీ ప్రముఖులు, పద్మవిభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, మోహన్‌బాబు, జయప్రద, జయసుధ, తాప్సి, పరుచూరి బ్రదర్స్ కూడా హాజరు కానున్నారు. అలాగే పెద్దాసుపత్రిలో 80మంది రోగుల సహాయకులకు, జూబ్లీ ఆసుపత్రిలో 25మంది రోగుల సహాయకులకు వసతి కల్పించేలా 2కోట్లతో నిర్మించనున్న రెండు షెల్టర్లను కూడా ఆ ఆసుపత్రులకు అప్పగించనున్నారని గురువారం నెల్లూరులోని హోటల్ లియోలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టి.సుబ్బరామిరెడ్డి లలితకళాపరిషత్ నెల్లూరు కన్వీనర్ కె.వి.రెడ్డి, పరిషత్ సెంట్రల్ కమిటీ ప్రధానకార్యదర్శి దొడ్ల వరదారెడ్డిలు తెలిపారు. అలాగే టీఎస్సార్ సేవాపీఠం ఆధ్వర్యంలో వికలాంగులు వీల్‌చైర్స్ అందిస్తామని, దళితవాడల్లో అంబేద్కర్, బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహాలను ప్రతిష్ఠించనున్నామని వారు వెల్లడించారు.

# కనకపోయినా కన్నవారయ్యారు



పాపను కలెక్టర్ బి.శ్రీధర్ చేతులమీదుగా దత్తత తీసుకుంటున్న పి.రమణయ్య దంపతులు

కన్నవాళ్లు 5నెలల పసిపాపను వీధుల పాల్జేస్తే ఏ సంబంధంలేని వాళ్లు ఆ పాపకు అన్నీ అయ్యారు. తమ కడుపున పుట్టకపోయినా ఆ పాపను తమ గుండెల్లో దాచుకున్నారు. కన్నవారిలాగే గుండెలకు హత్తుకున్నారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురైన 5నెలల పసిపాపను నెల్లూరు కలెక్టరేట్‌లో సి-సెక్షన్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న పి.రమణయ్య దంపతులు దత్తతతీసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ ఈ దంపతులను అభినందించి దత్తత ధృవీకరణ పత్రాన్ని వారికి అందజేశారు. జిల్లాలో పిల్లలు లేని తల్లిదండ్రులు అనాథపిల్లలను దత్తత తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. పిల్లలు లేనివాళ్లు ఐసిడిఎస్ కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జాయింట్‌కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, డిఆర్‌ఓ బి.రామిరెడ్డి, ఐసిడిఎస్ పి.డి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి నిధికి విరాళం



సరస్వతి నిధికి జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్‌కు చెక్కును అందజేస్తున్న వేగూరు కృష్ణరాజేంద్రరావు

జిల్లా కలెక్టర్ మానసపుత్రిక సరస్వతి నిధికి జిల్లా వెలమసంఘం తరపున 10,116 రూపాయల విరాళం అందజేశారు. సంఘం అధ్యక్షులు వేగూరు కృష్ణరాజేంద్రరావు బుధవారం కలెక్టర్ బి.శ్రీధర్‌ను కలిసి ఈ విరాళం అందజేశారు.

# ముందుక

- భారీగా ఆక్రమణల తొలగింపు

మనం ఏదన్నా ఇరుకురోడ్డులో వెళుతున్న ప్పుడు ట్రాఫిక్‌జాం అయితే ఈరోడ్డు వెడల్పు చేయలేదని ప్రజాప్రతినిధులను, అధికారులన తిట్టుకుంటుంటాం. ఆక్రమణలను తొలగించలే ఓట్లబ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని రాజకీయ నాయకులను ఆడిపోసుకుంటాం. కాని ప్రజ ప్రతినిధులు ఆక్రమణలు తొలగించి రోడ్ల వి రణకు శ్రీకారం చుడితే 'పేదల కొంపలు కూల్చే సారు', 'గుడిసె కూలింది - గుండెపగిలింది' అ హెడ్డింగులతో పత్రికలు విరుచుకుపడతాయి ప్రతిపక్షనాయకులయితే ధర్నాలకు దిగుతారు మరి రోడ్లు విస్తరించబల్లేదా? ఇరుకురోడ్ల మీ నరకయాతన అనుభవిస్తుండాల్సిందేనా? నగ మంతా ఆక్రమణలమయమై ఎంతగా ట్రాఫి ఇబ్బందులు తలెత్తుతున్నా ఫర్వాలేదా? బుధవా చేసుకున్న సంఘటనలు చూస్తే రాజకీయ నాయక అర్థమవుతుంది. ముత్తుకూరురోడ్డులో వున్న ఆ యంత్రాంగమంతా మోహరించి తొలగించిం నిర్మించుకుని వున్న ఇళ్లను బుధవారం తెల్లవారు పెట్టారు. హరనాథపురం సెంటర్‌నుండి ప్రా ఆక్రమణలను చిల్లకూరు సంఘం, సూర్యానగ



పోలీసులతో స్థానికుల వాగ్వివాదం

అంగరంగ వైభవంగా...

# వేణుగోపాలుని రథోత్సవ



అల్లరల్లరి నల్లనయ్య వేణువు చేతబట్టి రుక్మి సత్యభామ దేవేరుల నడుమ నిలిచి కళ్యాణకాంత వెదజల్లుతూ శనివారం రాత్రి నెల్లూరు మూలపేట భక్తులకు కనువిందు చేశాడు. వేణుగోపాలస్వా బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన కల్యాణో వంలో రుక్మిణి, సత్యభామలను పెండ్లాడి గజవా నంలో నగరవీధుల్లో విహారం చేస్తూ భక్తుల హృద లను రంజింపజేశాడు. ఆదివారం ఉదయం స శోభితుడైన స్వామి రుక్మిణి, సత్యభామలను చే రథారూఢుడై, పురవీధుల్లో తీర్చిదిద్దిన రంగురం ముగ్గుల నడుమ ఊరేగుతూ భక్తుల నీరాజనాల కున్నాడు. ఆదివారం రాత్రి పుష్పక విమాన నయనానందకరంగా విహరించాడు.

సోమవారం ఉదయం వెన్నతాళి ఉత్సవ నల్లనయ్య వెన్నముద్దలను అపహరించే సన్నివేశా భక్తుల మనస్సులలో తళుక్కుమని మెరిసేలా వేశా మంగళవారం సాయంత్రం పొన్నవాహనంపై కృష్ణుని రూపంలో శోభిల్లాడు. బుధవారం జరి ఏకాంత సేవతో అంగరంగవైభవంగా జరిగిన స్వా బ్రహ్మోత్సవాలు ముగిసాయి.

# కదిలిన ముత్తుకూరు రోడ్డు



• విస్తరణకు తొలగిన అడ్డంకి

రోడ్లెక్కి ధర్నాలకు దిగారు. నెల్లూరునగరంలో రామలింగాపురం జంక్షన్ నుండి ధనలక్ష్మిపురం వరకు ముత్తుకూరురోడ్డు ఎంతో ఇరుకుగా వుంటుంది. కృష్ణపట్నం పోర్టు, విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర పరిశ్రమలకు నెల్లూరు నుండి ఇదే ప్రధాన రహదారి. గత కొన్నేళ్ల కాలంలోఈ రోడ్డుపై ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. ప్రముఖ విద్యాసంస్థలన్నీ కూడా ఈ రోడ్డులోనే వుండడంతో ఆ దిశగా ట్రాఫిక్ ఎక్కువగా వుంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకునే ముత్తుకూరురోడ్డును వీఆర్‌సి సెంటర్ నుండి ధనలక్ష్మిపురం వరకు నాలుగులైన్లు చేయాలని సంకల్పించారు. ఈమేరకు నిధులు మంజూరు కావడం, శంకుస్థాపన చేయడం కూడా జరిగిపోయాయి.

వీఆర్‌సి సెంటర్ నుండి రామలింగాపురం జంక్షన్ వరకు రహదారి విస్తరణ పూర్తయ్యింది. అలాగే ధనలక్ష్మిపురం వైపు నుండి రామలింగాపురం వరకు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ రహదారి పక్కనున్న డ్రైనేజీ కాలువను కూడా మారుస్తున్నారు. అయితే హరనాథపురం ప్రాంతంలో రోడ్డు పక్కనేవున్న దాదాపు 700ఇళ్లను ఖాళీ చేయిస్తేనేగాని ఈ ప్రాంతంలో నాలుగులైన్లు కుదరవు. ఈ ఇళ్లను తొలగించేందుకు నగరపాలక సంస్థ అధికారులు బుధవారం నుండి శ్రీకారం చుట్టారు. అయితే ఉన్నపళంగా అధికారులు ఆక్రమణలను ఖాళీచేయించడంతో తమకు ప్రత్యామ్నాయ స్థలాలను చూపాలని బాధితులు కోరుతున్నారు. ఇందులో తప్పులేదు. గూడు కోల్పోయిన వాళ్లు నీడ కోరొచ్చు. ఆ దిశగా అధికారులు చర్యలుతీసుకుని వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాల్సివుంది. ఒక అభివృద్ధి ప్రక్రియను అడ్డుకోవడం పద్ధతికాదు. ఈరోజు మనం దీనిని కాదంటే రేపటికి అది ఇంకా పెద్దసమస్యవుతుంది. ఆక్రమణలను ఆరంభంలోనే అడ్డుకుంటే ఇంత తలనొప్పి వుండదు.

నెల్లూరునగరం హరనాథపురంలో చోటు
ఆలోచనలు ఎంత వక్రమంగా వుంటాయో
ణలను బుధవారం పెద్దఎత్తున అధికార
ర్వేపల్లి పంటకాలువ గట్లపై 50ఏళ్లుగా
సునుండే అధికారులు కూల్చడం మొదలు
మయ్యే కృష్ణపట్నం పంటకాలవపైనున్న
పోలో ఆసుపత్రి సెంటర్‌లో ప్రాంతాల్లోని
దాదాపు 500ఇళ్లు, చేపలు, రొయ్యల షాపులను ప్రొక్లైన్లతో సాయంత్రానికల్లా కూల్చేసారు. పోలీస్, రెవెన్యూ, నగరపాలక, నీటిపారుదలశాఖ అధికారులు భారీఎత్తున మోహరించి ఈ తతంగాన్ని ముగించారు. ఇక్కడ ఆక్రమణలు తొలగించరాదని తెలుగుదేశం, వైయస్సార్‌కాంగ్రెస్, సీపీఎం పార్టీల నాయకులు ఇది అన్యాయమంటూ



విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

## చప్పట్లు - చీవాట్లు

-శివ

# ప్రేమ... పెళ్లి... విడాకులు!

ప్రేమ గుడ్డిదని చాలామంది అంటుంటారు. ప్రేమ గుడ్డిదే కాదు మూగ, చెవిటి, అవిటిది కూడా! అయితే ఓ రకమైన ప్రేమకే ఈ అంగవైకల్యం సోకింది. భార్యాభర్తల మధ్య వున్న ప్రేమ... తల్లి బిడ్డపట్ల చూపించే ప్రేమ... అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ల మధ్య ప్రేమ... స్వచ్ఛమైనది.

కాని ఈరోజుల్లో ప్రేమంటే ఇద్దరు యువతీయువకుల మధ్య వున్నదే అనే భావం పెరిగిపోయింది. ఏ టీవీ పెట్టినా, ఏ సినిమా చూసినా ఇదే నేటి ప్రేమ సంస్కృతి అన్నట్లు ఊదరగొట్టేస్తున్నాయి. పాశ్చాత్య పోకడలు వెర్రితలలు వేస్తున్నకాలంలో తనకొక ప్రేమికుడు లేకపోయినా, తనకొక ప్రియురాలు లేకపోయినా యువతీయువకులు ఆదో పెద్ద వెలితిగా ఫీలవుతున్నారు.

తమ మధ్య పుట్టిన ఆకర్షణకు 'ప్రేమ' అనే ముసుగు తొడిగి అదే లోకం అనుకుంటున్నారు నేటి యువత. 20రోజుల క్రితం పరిచయమైన అబ్బాయి లేదా అమ్మాయి కోసం 20ఏళ్లు పెంచిన తల్లిదండ్రులను దూరం చేసుకోవడమే కాదు, వారిని శత్రువులుగా చూస్తుండడం విచారించాల్సిన విషయం. ఇటీవల నెల్లూరు రైల్వేస్టేషన్‌లో జరిగిన ఓ సంఘటన చూస్తుంటే వెర్రితలలు వేస్తున్న ఆకర్షణ ఇంత దూరం తీసుకెళుతుందా? అని ఆశ్చర్యమేస్తుంది.

ఒక ఊరు కాదు... ఒక కాలేజీ కాదు... ఒకరికొకరు బంధువులూ కాదు... అమ్మాయిది హైదరాబాద్, అబ్బాయిది నెల్లూరు. ఫోన్‌లో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. తమను తాము 'ప్రేమలేఖ' సినిమాలో హీరో అజిత్, హీరోయిన్ దేవయానిలాగా ఊహించుకున్నారేమో...? మనసులు కలిసాయి కదా అని హైదరాబాద్ నుండి అమ్మాయి, నెల్లూరు నుండి అబ్బాయి జెండా ఎత్తేసి భద్రాచలం వెళ్లారు. అక్కడ ఏడడుగులువేసి మూడుముళ్లతో ఒక్కటయ్యారు. ఒంటరిగా వెళ్లి జంటగా వచ్చిన తమ కొడుకును చూసి తల్లిదండ్రులు కోప్పడ్డారు. ఇంట్లో వుంటే నువ్వొక్కడివే వుండు... లేకుంటే మేం లేమనుకో అనడంతో అబ్బాయికి ప్రేమమత్తు దిగిపోయింది. నువ్వు నాకు అక్కరలేదంటూ మూడురోజుల క్రితం పెళ్లి చేసుకున్న యువతిని రైలెక్కించడానికి నెల్లూరు రైల్వేస్టేషన్‌కు తీసుకొచ్చాడు. పెళ్లి చేసుకుని నన్ను మోసం చేస్తావా? అంటూ ఆ యువతి తన భర్తపై దాడికి దిగింది. అక్కడున్న ప్రయాణీకులు సర్దిచెప్పి శాంతపరచగా, ఆ యువకుడు పరారయ్యాడు.

ఇలాంటి కథలు ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట జరుగుతూనే వుంటాయి. 'ప్రేమ'ను ఎవరూ తప్పుబట్టరు. కాని తల్లిదండ్రులను వంచించి వారేమైపోయినా పర్వాలేదు, మా దారి మాదే అన్నట్లుండే ప్రేమలు ఎప్పుడూ విజయం సాధించవు.

# మనసులేని ముఖ్యమంత్రి

## మూగ చెవిటి పిల్లలపట్ల సియం వింతవైఖరి



ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఆరోగ్య మేధావుల ఆలోచనల ఫలితమే కొక్లియార్ ఇంప్లాంటేషన్ సర్జరీ. తమకు సంబంధం లేకుండా ప్రకృతి నియమానికి వ్యతిరేకంగా పుట్టు మూగ, చెముడు బాధితులకు ఈ శస్త్రచికిత్స ఓ మహావరం. ఆంధ్రరాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఈ సర్జరీని చేర్చారు. ఆరున్నర లక్షల రూపాయలు వ్యయంతో పుట్టిన బిడ్డ నుండి 12సంవత్సరాల వరకూ పేదవారైన కుటుంబాలలో ప్రకృతి వంచితులైన పుట్టు మూగ, చెముడు బిడ్డలకోసం ఆ మహానాయకుడు ప్రవేశపెట్టారు. రాజకీయనాయకుని కంటే ముందు ఆయన ఆరోగ్యమేధావి అంటే డాక్టర్. అందుకే అత్యంత వ్యయమైనదే అయినా, ఎందరో పేదవారి బిడ్డలకు అందుబాటులో లేని కొక్లియార్ ఇంప్లాంటేషన్ సర్జరీని వారి బిడ్డల సౌకర్యార్థం ఆరోగ్యశ్రీ లిస్టులో కలిపి ఎంతో సహాయపడ్డారు. ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న సమయంలో దాదాపు 500మందికి పైగానే కొక్లియార్ శస్త్రచికిత్స జరిగింది. మాటేరాని నోట పాట వినిపించింది. మాట్లాడలేని చిన్నారులంతా "థ్యాంక్యూ సి.యం అంకుల్" అంటూ సి.యం క్యాంప్ కార్యాలయంలో ఆయనతో గ్రూప్‌ఫోటో కూడా తీసుకున్నారు. ప్రమాదవశాత్తు రాష్ట్ర ప్రజలకు ఆయన దూరమైన తర్వాత రాష్ట్ర పగ్గాలు చేపట్టిన రోశయ్య హయాంలో అసలు సర్జరీలు జరిగిన దాఖలాలేలేవు. ఇక కెప్టెన్ కిరణ్‌కుమార్ నేతృత్వంలో కూడా ఇంతవరకూ ఆరోగ్యశ్రీ క్రింద ఒక్క సర్జరీ కూడా జరగలేదు. అంతేకాకుండా మంచిని పెంచుకుంటూపోవాల్సిన రాష్ట్ర అధినాయకుడు, త్రుంచేశాడు. ఈయనకు తెలియదు, తెలిసినవారు చేసింది కొనసాగించడు. తెలుసుకొనేందుకు ప్రయత్నించడు. అందుకే ఆనాడు వైయస్ పిల్లల వయోపరిమితిని 0–12గా ఆరోగ్యశ్రీ లిస్టులో ఏర్పాటుచేశారు. మన కిరణ్‌మాత్యులు దాన్ని 0–02గా చేశారు. ఇదెంతోదారుణమని చెప్పేముందుగా చెప్పాల్సిన విషయం మరొకటుంది. సాధారణంగా పేదవారికి పిల్లల విషయాన్ని శ్రద్ధగా పరిశీలించే సమయం, సానుకూలత వుండదు. అసలు ఎంత చదువుకున్న మేధావులైన తల్లిదండ్రులు కూడా 24 నెలల్లోపల తమ బిడ్డ పుట్టు మూగ, అని గుర్తించగలరా? గుర్తించగలిగే వారు .05శాతం ఉండవచ్చు. అలాంటి అతిసున్నితమైన విషయం కిరణ్‌కుమార్ రెడ్డికి చెప్పేందుకు ఎవరూ సాహసించలేదేమో? ఒక వేళ చెప్పినా ఆయనకు ఆ సమయంలో బధిరత్వం ఆవహించిందేమో? మానవీయకోణంలో వైయస్ నిర్ణయించిన వయోపరిమితిలో 10సంవత్సరాలు కోతవేసి ఎంత అమానవీయమైన చేష్టకు ఒడిగట్టాడు కిరణ్. ఇంతకంటే ఈయన గూర్చి చెప్పాల్సిందింకేమీ లేదు. అన్నం ఉడికిందా? లేదా? అనేందుకు ఒక్క మెతుకు పరిశీలిస్తేచాలు. అసమర్థ కిరణ్ పరిపాలనకు కొక్లియార్ ఇంప్లాంటేషన్ సర్జరీకి 10సంవత్సరాల వయస్సును తగ్గించటమే గీటురాయి. ఆయన తుగ్లక్ పరిపాలనకు ఇది పరాకాష్ఠ.



ఎలిస్సాండ్రో వోల్టా


### కొక్లియార్ ఇంప్లాంటేషన్ అంటే ఏమిటి?

పుట్టు మూగ, చెవుడు గలవారికి శస్త్రచికిత్స ద్వారా ఎలక్ట్రానిక్ డివైజ్‌ను ఏర్పాటుచేసి, వారికి వినికిడిని కృత్రిమంగా ఏర్పాటుచేయటం. దీనిని సాంకేతికంగా "బయోనిక్ ఇయర్" అని అంటారు. 1790 ప్రాంతంలో ఎలక్ట్రిక్ బ్యాటరీ ప్రమాణాలు పెంచిన వ్యక్తి ఎలిస్సాండ్రో వోల్టా. ఈయన తన స్వంత చెవులకు 50 ఓల్ట్‌ల సర్క్యూట్ ద్వారా ఇనుపరాడ్స్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. అప్పుడు ఆయనకు చిక్కని పులుసు ఉడుకుతున్న శబ్దం వినపడింది. ఆనాడే 'కొక్లియార్' సిస్టమ్‌కు బీజంపడింది. ఆనాటి నుండి ఎంతో మంది పరిశోధకుల పరిశోధనల ఫలితంగా రకరకాల పరిశీలనలకు గురైంది. 1950లో ఫ్రెంచ్ శస్త్రచికిత్సకులైన ఆంద్రీ డిజోర్నో మరియు చార్లెస్ ఐరీస్‌లు శస్త్రచికిత్స చేసి వైర్లను చెవిలోని నరాలకు ఏర్పాటుచేయటం ద్వారా నరాలను వ్యాకోపింపచేసారు. ఈ జంటసర్జన్లు 1957లో ఒకే వైరు ద్వారా శస్త్రచికిత్స చేశారు. చాలా కొద్ది సమయంలోనే రెండవసారి కూడా సర్జరీ చేయాల్సి వచ్చింది. అది కూడా కొద్ది కాలమే పనిచేయటం వల్ల మూడవసారి శస్త్ర చికిత్స చేసేందుకు చార్లెస్ ఐరీస్ విముఖత వ్యక్తంచేశారు.



1961లో డా॥విలియంహౌజ్, డా॥ జాన్‌డొయల్,లు ఎలక్ట్రికల్ ఇంజనీర్ జేమ్స్ డొయల్‌లు సంయుక్త పరిశోధనలు జరిపి కొంత ఫలితాలను సాధించారు. 1970లో జాక్ అర్బన్ అను మరో ఇంజనీర్‌తో కలిసి మరికొంత ప్రోగ్రెస్ సాధించారు. అదే సంవత్సరంలో బంగారుతీగల ఎలక్ట్రోడ్‌తో డా॥రాబిన్ మైఖేల్‌సన్ పెద్దవారిపై కొక్లియార్ శస్త్రచికిత్స ద్వారా మరింత అభివృద్ధి సాధించారు.

1972లో కొక్లియార్ ఇంప్లాంట్ ప్రాజెక్ట్ మరింత పురోభివృద్ధి సాధించి మెదడులోని ఆడిటరీ నర్వ్‌కు ఎలక్ట్రికల్ స్టిమ్యులేషన్ ఇవ్వటం ద్వారా సరైన శబ్దాలను వినిపించగలిగేలా చేయటం జరిగింది. ఈ ఇంప్లాంట్స్‌ను తయారు చేసేందుకు ముగ్గురు పెద్ద తయారీదారులు రకరకాల డిజైన్‌లలో తయారుచేసే పేటెంట్ హక్కు కోసం ప్రతిపాదించారు. కాగా నాసాలోని పేటెంట్ కౌన్సిల్ ఆగష్టు 1, 1974లో పరిశీలించిన అనంతరం, జూనియర్ ఆడమ్ యం.కిస్సయ్య 13 డిసెంబరు, 1977న పేటెంట్ హక్కు పొందాడు. 1982సెప్టెంబరులో అత్యంత సాంకేతికంగా తయారుచేసిన డిజైన్ వైద్యరంగంలో పుట్టు బధిరులకు అందుబాటులోకి వచ్చింది. అక్కడనుంచి ఎంతో టెక్నాలజీ అభివృద్ధిచెంది మన రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ క్రింద కూడా డా॥వై.యస్.ఆర్ ద్వారా చేర్చటం జరిగింది. 222 సంవత్సరాలనాడు తన శరీరంపై ప్రయోగించుకున్న మేధావి, మేధస్సు నుండి ప్రారంభమైన పరిశోధన నేడు ఎందరో బధిరులకు, వినికిడి కల్పించే కల్పవృక్షంగా మారింది. విజ్ఞానమా నీకు నమస్సులు.



## మేషం

వ్యాపార విస్తరణలో కొద్ది అవరోధాలుంటాయి. ఆశించిన ఆదాయం ఉండకపోవచ్చును. కానీ ఆర్థిక వ్యవహారాల నిర్వహణలోగాని, చేపట్టిన పనులందుగాని సమర్థతతోపాటు ఉంటారు. వృత్తిపరంగా [illegible] కారం ఉంటుంది. ఆనుకున్న పనులు నిదానంగా జరుగుతాయి. కుటుంబసౌఖ్యం, పెట్టుబడుల మీద లాభాలుంటాయి. ఆధ్యాత్మిక కార్యాలలో పాల్గొంటారు.

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

## వృషభం

ఇతర వ్యాపారాలు పెరిగి, ఊరటకలిగే విధంగా ఉంటారు. వృత్తిపరంగా అవకాశాలు ఆదాయం బాగుంటుంది. వ్యాపారవర్గాల వారికి శ్రమకు తగ్గ ఫలితం ఉంటుంది. ఆదాయం [illegible] శుభకార్యాలు, దైవకార్యాలలో పాల్గొంటారు. ఉద్యోగులకు, కళాకారులకు అదనపు బాధ్యతలున్నా సహకారం బాగుంటుంది. కుటుంబ వర్గాల సంబంధాలు బాగుంటాయి.

కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు

## మిథునం

వృత్తిపరంగా శ్రమతో పాటు [illegible] పరిచయాలు, రాజకీయ పలుకుబడి బాగుంటుంది. ఉద్యోగ ప్రయత్నాలలో అవకాశాలు [illegible] కుటుంబసభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. ఉద్యోగులు సమర్థతతో పనులుచేసి అధికారులతో సన్నిహితంగా ఉంటారు. దైవ, ఆధ్యాత్మిక, సేవాకార్యాలలో శ్రమించి ఉంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

## కర్కాటకం

ఆర్థికస్థితి బాగుండినా మధ్యలో అదనపు ఖర్చులుంటాయి. వృత్తి వ్యాపారాలలో ఆదాయము బాగుంటుంది. స్వయంశక్తితో అనుకున్నది సాధిస్తారు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, స్థానమార్పులుండవచ్చును. అవగాహనలోపం వల్ల కుటుంబంలో చిన్న ఇబ్బందులు కలుగుతాయి. శుభకార్యాలలో పాల్గొనడం, గృహ మార్పులు వస్తు వాహన కొనుగోలు ఉంటాయి.

పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష

## సింహం

కుటుంబ సమేతంగా దూరప్రయాణాలుంటాయి. వృత్తిపరంగా విశ్రాంతిలేకపోవడం, రాబడి పెరుగుతుంటుంది. వ్యాపారవర్గాలకు పోటీ పెరిగి ఆదాయం తగ్గుతుంది. చిన్నచిన్న విషయాలపై బంధువర్గం నుండి విమర్శలుంటాయి. చేపట్టిన పనులు ఒత్తిడితోనే జరుపవలసి ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలలో కొందరపాటు నిర్ణయాలు జరిగి ఇబ్బందిపడే స్థితి ఉన్నది.

మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదము

## కన్య

అంచనాలకుమించిన ఖర్చుల వల్ల ఇబ్బందులెదుర్కొంటారు. వృత్తిపరంగా, వ్యాపారపరంగా కృషికితగ్గ ఆదాయం ఉంటుంది. అనుకూలతలు [illegible] వారు మేలు చేస్తారు. [illegible] విమర్శలు విస్మరిస్తారు. కుటుంబసభ్యుల అనుకూలత కలుగును. అధికారుల నుండి ఉద్యోగ, వాణిజ్యవర్గాలకు ఒత్తిడి ఇబ్బందులు కలుగుతాయి.

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

## రాశి - మీ వాసి

తేది 20.04.2012 నుండి

తేది 26.04.2012 వరకు

ఈ వారము మీనంలో బుధుడు, మేషంలో రవిగురువులు, వృషభంలో శుక్రకేతువులు, సింహంలో కుజుడు, తులలో శని, వృశ్చికంలో రాహువు, మేష వృషభ మిథున రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు, వాణిజ్యనగర్, నెల్లూరు.

**పంచాంగము:** తేది 24 గురువారం అక్షతదియ. తేది 26 గురువారం ఆదిశంకరజయంతి.

**ముహూర్తములు:** తేది 25 బుధవారం ఉదయం 10.50 నుండి 12.00లోగా కర్కాటకలగ్నమున వివాహ గృహారంభ, అన్నప్రాశన ఉపనయనాదులు. రాత్రి గంట 9.43 నుండి 11.53లోగా ధనుర్లగ్నమున గృహప్రవేశ వివాహాదులు.

**చైత్రమాస కృష్ణపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది 20 | శుక్ర | చతుర్దశి | ఉ.గం.9.50ని |
| తేది 21 | శని | అమావాస్య | ఉ.గం.11.14ని |

**వైశాఖమాస శుక్లపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది 22 | ఆది | పాడ్యమి | మ.గం.1.43ని |
| తేది 23 | సోమ | విదియ | సా.గం.3.48ని |
| తేది 24 | మంగళ | తదియ | సా.గం.5.19ని |
| తేది 25 | బుధ | చవితి | రా.గం.7.28ని |
| తేది 26 | గురు | పంచమి | రా.గం.3.49ని |

## తుల

పరిశ్రమలు, వ్యాపారవర్గాల వారికి ఆర్థిక ఇబ్బందులుంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు, ఋణాల వల్ల చేసే ఇబ్బందులు. సొంత వృత్తులు నిర్వహించే వారికి కొద్ది మేలుగా ఉంటుంది. నెలజీతముండే ఆదాయం తగ్గుతుంది. అనుకున్న పనులు నిదానంగా జరగడం, బంధువర్గంతో అనారోగ్య వార్తలువినడం, పెట్టుబడులపై ఆదాయం తగ్గడం జరుగుతుంది. గృహ, వస్తు వాహన కొనుగోలుంటాయి.

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

## వృశ్చికం

ఆగస్థాల్యు అవకాశాలు వ్యాపార, పరిశ్రమలందు దొరుకుతున్నను. వృత్తి వ్యాపారాలలో స్వల్పంగా ఆదాయం పెరుగుతుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు రావడం వల్ల టెన్షన్ పడుతుంటారు. సొంత వ్యాపారాలు కలిసి రాగలవు. కుటుంబంలో మీకు అనుకూలత తక్కువగా ఉంటుంది. ఉద్యోగవర్గాలకు స్థానచలనము, అదనపు బాధ్యతలుంటాయి. విద్యార్థులకు మంచి అవకాశాలు.

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

## ధనుస్సు

గృహ మార్పులు, వస్తు వాహన కొనుగోలుచేస్తుంటారు. ఆర్థికంగా, పెను ఆరోగ్యలోపం వల్ల బాధలుంటాయి. వ్యాపారులకు పెద్దల ప్రోత్సాహం పొందే అవకాశం, కొద్దిపాటిగా ఆదాయవృద్ధి ఉంటుంది. వృత్తిపరంగా వారికి ప్రోత్సాహకాలు, ఋణాలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతి స్థానమార్పులు. ఆదనపు బాధ్యతలుంటాయి. విద్యార్థులు బాగుంటుంది.

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము

## మకరం

ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి. స్థానచలనము ఉండవచ్చును. శుభకార్యాలలో పాల్గొనడం, బంధుమిత్ర ఆదరణ వంటి మధురక్షణాలుంటాయి. దుంపాల నైపుణ్యం, వాహనాలు నడుపడంలో జాగ్రత్తలు అవసరం. వృత్తి వ్యాపారాలలో సగటున ఆదాయం. దూర ప్రయాణాలుంటాయి. వ్యాపారవర్గాలకు మంచి అవకాశాలు కొత్త భాగస్వామ్యాలు. రాబడి ఉంటుంది.

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

## కుంభం

చేపట్టిన పని ఎటువంటి సమర్థవంతంగా నిర్వహిస్తారు. పెద్దల, సన్నిహితులు [illegible] లాభాలుంటాయి. కొత్తకాంట్రాక్ట్ లీజులు లభించగలవు. రాజకీయ పలుకుబడి బాగుంటుంది. పెద్దల, శుభకార్యప్రయత్నాలు సఫలం కాగలవు. కుటుంబంలో వృత్తి వ్యాపారాలలో మంచి అభివృద్ధి అవకాశాలు దొరకడం, ఆదాయం పెరగడం ఉంటుంది. ఇంటి వ్యాపారానికి మాటలోని కుటుంబంలో సహాయం చేస్తారు.

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు

## మీనం

అనుకోకుండా కొన్ని అభివృద్ధికరమైన పనులు కలిసివస్తాయి. వృత్తి వ్యాపారాలలో రాబడి బాగుండినా అవసరాలకు ఋణాలు చేయవలసి వస్తుంది. విలువైన వస్తువులు, పత్రాల విషయంలో జాగ్రత్త అవసరం. కొత్త వ్యవహారాలలో కొంత ధనం లభిస్తుంది. ఉద్యోగులకు అధికారులకు పనిభారం పెరుగును, సహకారం బాగుంటుంది. అధికారిక, అనధికారిక ప్రయాణాలుంటాయి.

పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

# లే-అవుట్‌లకు రెవెన్యూ అనుమతుండాలి

**- కావలి డివిజన్ పంచాయితీ అధికారి**

సాగుభూమిని వేరే ఆర్థిక్రయాలకు వినియోగించుకోవాలంటే ముందుగా రెవెన్యూశాఖ అనుమతి తీసుకోవాలని కావలి డివిజన్ పంచాయితీ అధికారి బారుషాఖాన్ చెప్పారు. కోవూరు పంచాయితీ కార్యాలయంలో 18వ తేదీ పంచాయితీ రికార్డులను తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి డివిజన్‌లో 301 లే-అవుట్‌లు వేయటం జరిగిందని, అందులో 116 లే-అవుట్లు మాత్రమే రెవెన్యూశాఖ అనుమతి పొందిన సక్రమమైన లే-అవుట్లన్నారు. కావలి డివిజన్ పరిధిలో అనుమతి లేకుండా వేసిన లే-అవుట్ల యాజమాన్యంపై ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోనున్నామని ఆయన స్పష్టంచేశారు. గ్రామాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా లే-అవుట్లు వేసే వారిపై పంచాయితీ అధికారులు చర్యలు చేపట్టి, నివేదికను తమకు పంపాలన్నారు. రికార్డుల తనిఖీ కార్యక్రమంలో కోవూరు పంచాయితీ అధికారులు, కార్యదర్శి పాల్గొన్నారు.

# డా॥అంబేద్కర్ విగ్రహ శంకుస్థాపన

చేజర్ల మండల పరిధిలోని ...పాలిలేరు గ్రామంలో 18వతేదీ భారత సంవిధాన్ (రాజ్యాంగం) నిర్మాతల ముందటి అధ్యక్షుడు, దళితమేధావి డా॥బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపనకు శంకుస్థాపన జరిగింది. రాష్ట్ర దళిత మోర్చా చేజర్ల మండలశాఖ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టింది. కార్యక్రమంలో తెలుగుదేశం మండల కన్వీనర్ జి.రాంబాబు, ఎపియస్ఆర్‌టిసి రీజనల్ ఎస్సీ, ఎస్టీ, అసోసియేషన్ అధ్యక్షుడు బి.నరసయ్య, దళితమోర్చా మండల అధ్యక్షుడు దాసరి నర్సింహులు, ఉపాధ్యక్షుడు బి.రాధాకృష్ణ, విశ్రాంత వి.ఆర్.ఓ. కె.నరసయ్యతో పాటు దళితులు పాల్గొన్నారు.

# పగటిపూట కరెంటివ్వండి

వ్యవసాయ విద్యుత్‌ను రాత్రివేళల్లో అమలుపరిస్తే పొలాల్లో ఇబ్బందులుంటాయని పొదలకూరు మండల గ్రామాలకు చెందిన రైతులు తహశీల్దారు డి.రామకృష్ణకు 18వ తేదీన విజ్ఞప్తిచేశారు. నిమ్మతోటలకు నీళ్లు పెట్టుకోవటం రాత్రివేళల్లో కష్టంగా ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో మండలపరిధిలోని మొగళ్లూరు, వావిలంపల్లి, ఊసనపల్లి, అంకుపల్లి, ఇతర గ్రామాల రైతులు కూడా పాల్గొన్నారు.

# పిల్లలందరూ బడికి రావాల్సిందే

**- లేబర్ అధికారి సుబ్బారావు**

గ్రామాలలో బడిఈడు పిల్లలు చదువుకోకుండా యజమానుల వద్ద పనిలో ఉంటే గుర్తించి, అధికారులు దృష్టికి తేవాలన్నారు కావలి కార్మికశాఖాధికారి సుబ్బారావు. 18వతేదీ కావలి తహశీల్దారు కార్యాలయంలో డివిజన్‌లోని పంచాయితీల వి.ఆర్.ఓ.లతో ఆయన సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరూ పాఠశాలల్లో చదువుతూ వుండాలన్నారు. అలాకాని పక్షంలో సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ కారణాల వల్ల తల్లిదండ్రులు పిల్లలను పనులకు పంపిస్తున్నారో? పాఠశాలలకు పంపించకుండా విముఖత చూపుతున్నారో? సమగ్ర నివేదిక అందజేయమని ఆయన వి.ఆర్.ఓ.లను కోరారు. సమావేశంలో తహశీల్దారు శ్రీమతి ప్రమీలమ్మ, ఆర్.ఐ. వెంకటరామి రెడ్డి, డి.టి. హరనాథ్, సీనియర్ అసిస్టెంట్ సురేశ్, డివిజన్‌లోని అన్ని పంచాయితీల వి.ఆర్.ఓ.లు పాల్గొన్నారు.


## వధువు కావలెను — పెళ్లి సంబంధాలు — వరుడు కావలెను

1. 1983 మార్చి 18 జననం. ఎత్తు 5'3". చదువు బి.టెక్(బయోటెక్), యం.టెక్(బయోమెడికల్ మెటీరియల్స్). వ్యాపారం రియల్ ఎస్టేట్స్, కన్‌స్ట్రక్షన్స్. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం ప్రకాశంజిల్లా. ఆస్తివిలువ 20కోట్లు.
2. 1982 డిసెంబర్ 23 జననం. ఎత్తు 5'7". చదువు యం.బి.బి.యస్(రష్యా), యం.డి.(జనరల్ మెడిసిన్), సిద్ధార్థ మెడికల్ కాలేజ్(విజయవాడ). ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం అనంతపూర్. ఆస్తి విలువ 25కోట్లు.
3. 1985 ఆగష్టు 28 జననం. ఎత్తు 5'10". చదువు బ్యాచులర్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, డిప్లొమా కమర్షియల్ కుక్కరీ(ఆస్ట్రేలియా). డిప్లొమా హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్(ఆస్ట్రేలియా). ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. [illegible] డీలర్ ఎక్స్‌పోర్ట్స్. స్వస్థలం చిత్తూరుజిల్లా. ఆస్తి విలువ 25కోట్లు.
4. 1983 మే 12 జననం. ఎత్తు 5'5". చదువు యం.బి.బి.యస్(రామయ్య మెడికల్ కాలేజ, బెంగుళూరు), యం.డి.(రేడియాలజీ) నారాయణ మెడికల్ కాలేజ, నెల్లూరు. ఉద్యోగం సెంట్ జాన్స్ హాస్పిటల్ (బెంగుళూరు). ఆస్తి విలువ 25కోట్లు. స్వస్థలం బెంగుళూరు. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం.
5. 1984 ఏప్రెల్ 5 జననం. ఎత్తు 5'9". చదువు బి.ఇ(ఎలక్ట్రానిక్స్) బెంగుళూరు. యం.యస్(ఎలక్ట్రానిక్స్) అమెరికా. ఉద్యోగం క్వాల్‌కాం శాండియాగో(కాలిఫోర్నియా). జీతం 100కె డాలర్లు సంవత్సరానికి. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం బెంగుళూరు. ఆస్తి వాటా 20కోట్లు.
6. 1988 జూలై 22 జననం. ఎత్తు 5'3". చదువు బి.ఇ(ఇన్‌స్ట్రుమెంటేషన్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బెంగుళూరు. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా. ప్రస్తుత నివాసం బెంగుళూరు. ఆస్తివాటా 2కోట్లు.
7. 1985 ఫిబ్రవరి 5 జననం. ఎత్తు 5'4". చదువు యం.బి.బి.యస్. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ఆస్తివాటా 4కోట్లు.
8. 1985 అక్టోబరు 27 జననం. ఎత్తు 5'6". చదువు బి.ఇ మద్రాసు, యం.యస్(లండన్). ఉద్యోగం బోయింగ్. జీతం నెలకు 70,000/-. ఆస్తివాటా 2కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
9. 1987 డిసెంబరు 24 జననం. ఎత్తు 5'3 1/2". చదువు బి.టెక్(ఐఐటి) చెన్నై, యం.బి.ఎ(ఐఐయమ్) బెంగుళూరు. ప్రస్తుతనివాసం విశాఖపట్నం. ఆస్తివాటా 5కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం.
10. 1981 ఆగష్టు 21 జననం. ఎత్తు 5'3". చదువు బి.టెక్(కంప్యూటర్స్), (జెయన్‌టియు), హైదరాబాద్. ఉద్యోగం ఐ.ఆర్.యస్(ఐటి), ట్రైనింగ్. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తివాటా 1కోటి. స్వస్థలం కడపజిల్లా.

[illegible] 25-9-413, [illegible] నెల్లూరు - 4 | 98480 34522, 94406 39460 | [illegible] నెల్లూరు - 3

PDF Compressor Free Version



# కాంగ్రెస్‌లోకి తారాచౌదరి!

[illegible]

## కదంబం

### తీరని ఋణంగా!

- బొగ్గరపు రాధాకృష్ణమూర్తి
సెల్: 98854 81939

[illegible]

### "సన్నిధి" వెబ్ మాగజైన్ ఆవిష్కరణ

[illegible]

## గూడూరు వార్తలు

### అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- అగ్నిమాపకశాఖ అధికారి కె.సత్యనారాయణ

[illegible]



### పోలియో రహిత సమాజాన్ని స్థాపించాలి



చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేస్తున్న సబ్ కలెక్టర్ వీరపాండియన్, డీఎస్పీ సురేష్‌కుమార్

[illegible]

PDF Compressor Free Version



# ప్రమాదనివారణ... ప్రాణరక్షణ

**- 'లాయర్'తో అగ్నిమాపకాధికారి జి.శ్రీనివాసరావు**



అగ్నిప్రమాదాలను నివారించి ప్రాణాలను రక్షించడమే లక్ష్యంగా తమ శాఖ పనిచేస్తుందని జిల్లా అగ్నిమాపక అధికారి జి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈనెల 14నుండి అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తమ శాఖకు సంబంధించిన విశేషాలను ఆయన 'లాయర్'తో పంచుకున్నారు. జిల్లా జనాభాను బట్టి 58 అగ్నిమాపక కేంద్రాలు అవసరం. కాని జిల్లాలో ఇప్పటికి 12వుండగా త్వరలో మర్రిపాడులో ఇంకో కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. మొత్తం 13అగ్నిమాపక వాహనాలుంటే అందులో రెండు మరమ్మతులకు గురయ్యాయి. 'పొగ నివారణ-ప్రాణరక్షణ' అనే నినాదంతో ఈ సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించాం. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు మంటలకంటే కూడా పొగవల్ల ప్రాణనష్టం అధికంగా జరిగే అవకాశం వుందన్నారాయన. 2011లో కొత్తగా ఉద్యోగ నియామకాలు చేపట్టడం వల్ల ప్రస్తుతం సిబ్బంది కొరత లేదన్నారు. 1944ఏప్రిల్ 14న ముంబైలోని విక్టోరియా పోర్టులో జరిగిన అగ్నిప్రమాదంలో దాదాపు వందమంది చనిపోయారని, వారి స్మృత్యంకంగా ప్రతి ఏటా ఏప్రిల్ 14వ తేదీ అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాలలో అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 18 అడుగులకంటే ఎత్తైన గృహభవనాలు, 15అడుగులకంటే ఎత్తుగల వాణిజ్య సముదాయాలు అగ్నిమాపక శాఖ నుండి ఎన్ఓసిలు తీసుకోవాలి. నెల్లూరులో 230కిపైగా అపార్ట్‌మెంట్లకు ఎన్ఓసి లేకుండానే నిర్మాణంలో వున్నాయని, వాటి యజమానులకు నోటీసులు జారీ చేసామని శ్రీనివాసరావు చెప్పారు. ప్రభుత్వ అనుమతి పొందిన పాఠశాలలు, చిన్న, పెద్ద పరిశ్రమలు ఎన్ఓసిలు పొందాలి, లేదంటే వాటి గుర్తింపును ప్రభుత్వం రద్దు చేయవచ్చు. ఎన్ఓసి లేని స్కూళ్లు, పరిశ్రమలకు నోటీసులు జారీచేసాము. జిల్లాలో అగ్నిమాపక కేంద్రాలు వున్న భవనాలు పాడుబడ్డాయి. వాటి స్థానంలో కొత్తవాటిని నిర్మించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాము. నెల్లూరు ఫైర్ స్టేషన్ ఆఫీసు కూడా శిథిలావస్థకు చేరిందని ఇంజనీరింగ్ శాఖ ధృవీకరించింది. ఇంకా ప్రభుత్వం నుండి కొత్త భవన నిర్మాణానికి అనుమతి రాలేదు. గూడూరులో పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యాలతో ఫైర్‌స్టేషన్ నిర్మాణం జరిగింది. వింజమూరులో నిర్మాణంలో వుంది. వేసవికాలంలో నీటి సమస్య అధికంగా వుంటుంది. డిఆర్‌డిఏ ద్వారా బోర్లు వేయిస్తే ఆ నీటిని వాడుకుంటామని జిల్లా అధికారులను అడిగివున్నాం. ఇంకా ఎటువంటి స్పందన రాలేదని ఆయన పేర్కొన్నారు.

## వీరేశలింగం జయంతి

బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు వ్యతిరేకించి, స్త్రీవిద్య, వితంతు పునర్వివాహాలను ప్రోత్సాహించిన కందుకూరి వీరేశలింగంపంతులు జయంతి కార్యక్రమాన్ని మండల కేంద్రమైన జలదంకి గ్రంథాలయంలో 16వ తేదీన ఘనంగా నిర్వహించారు. లోక్‌సత్తా ఉద్యమసంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంస్థ రాష్ట్ర సమన్వయకమిటీ సభ్యులు యం.మాలకొండారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీమతి విజయలక్ష్మి, గ్రంథాలయాధికారి జి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరుకి 'టి.యస్.ఆర్'

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తి ఇమేజ్‌తో పోరాడాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాజమోహన్‌రెడ్డికి ధీటైనవ్యక్తిని రంగంలో దించే ప్రయత్నాలను ఢిల్లీ కాంగ్రెస్ సాగిస్తోంది. ఇటు గల్లీ నుండి అటు ఢిల్లీ దాకా అందరినీ ఆకర్షించగల సమర్థుడిగా సుబ్బరామిరెడ్డిని పార్టీ గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే ఆయన రాజ్యసభ సభ్యత్వం ఇంకా దీర్ఘకాలమే వుంది. ఈ తరుణంలో ఆయన మళ్లా ఉపఎన్నికలకు రావలసిన అవసరంలేదు. ఇప్పుడు ఈ ఎన్నికలను ఎదుర్కొన్నా మళ్లీ రెండేళ్లలో ఎన్నికలు రాబోతున్నాయి కాబట్టి వున్నది వూడగొట్టుకుని కొత్త దానికోసం వెళ్లాల్సిన అవసరం ఆయనకు లేదు. తాను రాజకీయ జీవితాన్ని ప్రారంభించినప్పటి నుండే కాంగ్రెస్‌పార్టీ విధేయుడిగా వుంటూనే పార్టీ ఆదేశాలను శిరసావహిస్తూ దేశస్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ అనేక కీలకపదవులను తనస్వంతం చేసుకున్న చరిత్ర ఆయనది. ప్రస్తుతం రాష్ట్రంలో పార్టీ ఆపదలో వున్న విషయం జగమెరిగినసత్యం, ఈ తరుణంలో పార్టీ సుప్రీం శ్రీమతి సోనియా తనను స్వయంగా పిలిపించి నెల్లూరు పార్లమెంటుకు పోటీచేయమంటే ఆయన కాదనలేదు. ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఓవైపు తన ప్రమాణస్వీకార ముహూర్తంపై చింతిస్తూనే మరోవైపు రానున్న 18 అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలతో పాటు ఒక్క పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి గెలుపు గుర్రాలపై కసరత్తు చేస్తున్నాడు. ఇందులో భాగంగానే నెల్లూరుకు సుబ్బరామిరెడ్డి పేరును ఆయన అధిష్టానం వద్ద ప్రస్తావించినట్లు సమాచారం.

సుబ్బరామిరెడ్డి మంచి ప్రజాకర్షణ కలిగిన వ్యక్తి. తన వాక్చాతుర్యంతో ఎంతటి వారినైనా తనవైపు తిప్పుకోగల సమర్థుడు. తనే అభ్యర్థి అయితే నెల్లూరుజిల్లాలో తన రాజకీయ భవిష్యత్తుకు ఇది పునాది కాబోతోంది కాబట్టి తన శక్తియుక్తులన్నీవడ్డి పోరాడుతాడు. మేడమ్ ఆదేశిస్తే ఇక రంగంలో దూకడమే తరువాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్‌పార్టీకి సైతం ఆయనకు మించి వేరే గత్యంతరంలేదనే మాట ఆనోట ఈనోట ప్రయాణించి సోనియమ్మ చెవిన కూడా పడినట్లుంది. అందుకే సుబ్బరామిరెడ్డిసైతం మేడం చెబితే ఓకే అయినట్లు ఆయన అనుయాయుల ద్వారా అందిన సమాచారం.

మేడం అదరించి, సుబ్బరామిరెడ్డి నెల్లూరుజిల్లా రాజకీయాలలో రంగప్రవేశం చేస్తే డిసెంబర్ 30, 2011 నాటి సంచికలో 'లాయర్' చెప్పిన జోస్యం నిజమైనట్లే!

# అక్కడ ఫేవర్ - ఇక్కడ ఫీవర్

(మొదటిపేజీ తరువాయి)

ఉపసంహరించుకోలేకపోయాడు. రాష్ట్రం మొత్తంలో జరుగుతున్న దాడులను ఆపలేకపోతున్నాడు. అంతేకాకుండా ఇప్పటి వరకూ జరిగిన మద్యం సిండికేట్‌లపై దర్యాప్తు కొనసాగించకుండా తన పరిధిలోని ఏసిబిని నియంత్రించలేకుండా పోయాడనిపిస్తుంది. లేదా కేవలం కొత్తకోట ఒక్కడ్ని బాధ్యతల నుండి ప్రక్కకునెట్టే, ఏసిబి తన కాలిక్రింద పట్టాలా మార్చగలనని బొత్స ఊహించి ఉండివుండవచ్చు. ఇటు సి.యం, అటు బొత్స, ఇద్దరికీ మద్యం సిండికేట్‌ల విషయంలో వారనుకున్నవి అనుకున్నట్లుగా జరిగే పరిస్థితి వారి చేతిలోనే లేకుండాపోయింది. కేంద్ర సర్వీస్‌లో వుండిన ప్రస్తుత ఏసిబి ఛీఫ్ భూపతిబాబు, ఏనాడూ వార్తల్లో కనిపించని వ్యక్తి. ఆయన ఇప్పుడు 'వార్తల్లోవ్యక్తి' అయిపోయాడు. కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఎన్నుకున్న అనితరసాధ్యమైన మార్గం నుండి భూపతిబాబు ప్రక్కకు మళ్లగలిగే పరిస్థితి లేకుండా ఉంది. తన క్రిందిఉద్యోగి తయారుచేసిన ఫైల్సును కొనసాగించి కోర్టు ముందుకు తీసుకువెళ్లక తప్పనిసరి పరిస్థితి ఏసిబి చీఫ్‌ది. తన క్రింద నూతనంగా పోస్టింగ్‌లో కొచ్చిన శివధరరెడ్డి, బొత్స స్వంతమనిషిగా చలామణిలో వున్నాడు. ఇటువంటి పరిస్థితుల్లో 'సిట్' డైరెక్టర్ డైరెక్షన్‌ను మార్చగలిగేస్థితి ఏసిబి చీఫ్‌కు లేకుండాపోయింది. దాంతో ఆయన మద్యం విషయంలో దర్యాప్తును యథాతథంగా కొనసాగిస్తూ, తన క్రింది స్థాయి ఉద్యోగికంటే తీసిపోయిన అధికారినికాదు అని నిరూపించుకోదలచాడనేది వాస్తవం. కాదూ, కూడదంటే తనను తిరిగి కేంద్ర సర్వీసులోకి పిలిపించుకుంటారు. అంతే కదా. సొంత రాష్ట్రంలో ఛీ కొట్టించుకొని, పరాయి రాష్ట్రాలకెళ్లటంకంటే, తానూ సత్తాగల అధికారినే అని నిరూపించుకుంటూ బదలీకావటం "గుడ్డికంటే మెల్లనయమ"న్నట్లే కదా? అదే జరుగుతుంది నేడు రాష్ట్రంలో. ఎక్కడి విజయనగరం, ఎక్కడి నెల్లూరు. విజయనగరం బొత్స టెరిటరీ. అందువల్ల ఆయన ఆడింది ఆట పాడింది పాటగా మద్యం వేలంపాటల్లో రేషన్‌బియ్యంతో బ్రతుకు వెళ్ళబుచ్చుకొనేవారు, మద్యంషాపుల బినామీ యజమానులుగా చెలామణీ అవుతున్నారు. తడ నుండి శ్రీకాకుళం వరకూ ఈ తెల్లకార్డుల బాగోతాన్ని తేటతెల్లంచేసే పనిలో ఏసిబి నిమగ్నమయ్యింది. ఇందులో భాగంగా ఇప్పుడు నెల్లూరులో ఎవరి ప్రాపకంతో తెల్లరేషన్‌కార్డుదారులు మద్యం వ్యాపార యజమానులుగా వున్నారు? ఇది అదేదో డాలర్‌ల ప్రశ్న. ఇంకా ప్రతిపక్షాలు గళం విప్పలేదు.

నెల్లూరు ఏసిబి శాఖ డియస్పీస్థాయి అధికారికి క్షేత్రస్థాయిలో మద్యం దుకాణాల యజమానుల విషయంలో దర్యాప్తు చేయమని ఆదేశాలున్నాయి. దాంతో ఆయన ఇక్కడ తీగలాగాడు – నెల్లూరుజిల్లా మద్యంవ్యాపారుల డొంక కదిలింది.

జిల్లాలో మొత్తంగా మద్యం దుకాణాలు 348వున్నాయి. వీటిలో ఆయన దర్యాప్తులో 140 మద్యం దుకాణాల యజమానులు తెల్లరేషన్‌కార్డులు కలిగివున్నారు. అంటే వీరంతా బినామీ యజమానులే అని నిర్ధారణ అయిపోయింది. రైట్, బాగానే ఉంది. విజయనగరంలో తెల్లరేషన్‌కార్డు దారులంతా ఇంచుమించుగా బొత్స బినామీలు. మరి నెల్లూరులో ఈ కోటరీకి 'రింగ్ లీడర్లు' ఎవరు? అబ్బో ఇదో భేతాళ ప్రశ్న. సమాధానం చెప్పారో వారి తల పగిలిపోద్ది. కానీ సమాధానం ఎలాగోలా వచ్చితీరుతుంది. వదిలేట్టులేదు ఏసిబి ప్రత్యేక దర్యాప్తుబృందం డియస్పీ జె.భాస్కరరావు. క్షేత్రస్థాయికి పొమ్మంటే ఈయన నేతృత్వంలోని ప్రత్యేకబృందం క్షేత్రం పునాదులేందో? లెక్కకట్టున్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగిన మద్యంషాపుల యజమానుల్నేకాదు, వారికి మద్యం షాపుల టెండర్లలో దుకాణాలు దక్కేలా నియమనిబంధనలను తుంగలో త్రొక్కిన ఎక్సైజ్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులను, సిబ్బందిని కూడా లిస్ట్అవుట్ చేసేశారు.

నేడోరేపో దాదాపు 140మంది తెల్లకార్డులు కలిగిన మద్యం దుకాణాల బినామీలను కటకటాల పాలుచేయటం జరగనుంది. దాని వెంటనే వారిని విచారించటం కూడా జరుగుతుంది. వాస్తవాలు వారి నోటిలో నుండి తన్నుకుంటూ బయటకు రాకమానవు. ఇంకేముంది జిల్లాలో 'రింగ్‌లీడర్స్' ఎవరో తెరమరుగునుండి, వెలుగులోకి రావాల్సిందే. ఇప్పుడు ఒక రకంగా బొత్సకు హ్యాపీగా ఉంటుంది. నేనేకాదు నాకంటే అగ్రజులు నెల్లూరు జిల్లాలోనూ వున్నారని. దేముడు ప్రత్యక్షమై నీకేం వరం కావాల్నో కోరుకోమన్నాడట. దేవుడంతటివాడు కోరుకోమంటే, ఎవడో పనికిమాలినవాడు చెప్పినమాట గుర్తొచ్చిందంట మన భక్తుడికి, వెంటనే మా మేనమామ చెవిలో వెంట్రుకలు మొలిచేలా చేయమని కోరాడట దేముడ్ని. ఇంకేముంది మేనమామ చెవుల్లో రింగురింగుల వెంట్రుకలు మొలకెత్తాయి. అప్పటివరకూ దేముడి కోసం తపస్సు చేసిన వాడికేమో అదృష్టం పట్టలేదు. ప్రస్తుతం బొత్స కూడా అదే అనుకుంటుంటాడు. అధిష్టానం వద్ద అడిగేదేదో? మద్యం వ్యవహారం ఫైలు మూసేయమని అడగకుండా మేనమామ చెవుల్లో వెంట్రుకలలాగా కొత్తకోటను తప్పించమనటం ఎంత పొరపాటు అని. సి.యం మాత్రం కుదురుగా వున్నాడు. బొత్స బోల్తాపడ్డాడు. నెల్లూరుజిల్లాలో "రింగ్‌లీడర్లు" వారివారి ప్రయత్నాల్లో వారున్నారు. జయహో మద్యాంధ్రప్రదేశ్.

# 'క్యాప్టన్' మౌనరాగం

(మొదటిపేజీ తరువాయి)

బాగా నమ్మేవాడని డాక్టర్ వై.యస్ గుణగణాలను గురించి ఆయనకున్న వ్యక్తిగత అనుభవాలను ప్రజల ముందుంచాడు. ఫలానా వారిని నమ్మవద్దంటూ ఎంతో మందిని గురించి ఎన్నోసార్లు తాను హెచ్చరించానని చెప్పకనే చెప్పాడు.

ఆ ఫలానా వారిలో ఈయనా వున్నడా...? కె.వి.పిని కూడా రాజశేఖరరెడ్డి గుడ్డిగా నమ్మాడా...? ఆయనకు ఇవ్వవలసిన దానికన్నా ఎక్కువ ప్రాధాన్యతనే ఇచ్చాడా...? ఈ ప్రశ్నలన్నిటికీ అవుననే సమాధానం చెప్తున్నారు వై.యస్. అభిమానులు. డాక్టర్ వై.యస్ ఘోరమరణం అనంతరం జరిగిన, జరుగుతున్న పరిణామాలను బాగా గమనిస్తున్న వై.యస్ మిత్రులు, కుటుంబసభ్యులు, ఆత్మీయులు, ఆప్తులు కె.వి.పికి వై.యస్ అనవసర ప్రాధాన్యతను కల్పించాడన్నది ముక్తకంఠంతో చెప్తున్న సమాధానం. ఇది కఠోర సత్యం... ఎవ్వరూ కాదనలేని వాస్తవం.

వై.యస్ ప్రతి అడుగులోనూ కె.వి.పి ప్రభావం వుందనేది ఎక్కువ మంది భావన. కానీ వై.యస్ అపజయాలలోనే కె.వి.పి పాత్ర అధికం అనేది వై.యస్ ఆత్మీయుల వాదన. కె.వి.పి ఎక్కువగా మాట్లాడడు, తన మేధస్సంతా ఆచరణలోనే చూపిస్తాడని కొందరంటే, మాట్లాడితే తనకు లేని ప్రతిభ ఎక్కడ తేటతెల్లమౌతుందన్న భయమే ఆయన మూగనోముకి కారణమని మరికొందరి అభిప్రాయం.

ఏది ఏమైనప్పటికీ డా॥వై.యస్ పరిపాలనలో ఈయన చక్రం తిప్పాడన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇప్పుడు కటకటాలలో వున్న ఐఏఎస్‌లు తప్ప మిగిలిన వారంతా ఆయన గది బయట గంటలకొద్దీ దర్శనం కోసం నిరీక్షించిన వాళ్లే. ఒక సామాన్య వ్యక్తికి అసామాన్యస్థానాన్ని కల్పించి, తన తరువాత తనంతటివాడు ఈయనే అని అధికార అనధికార ప్రముఖులకు సందేశమిచ్చే స్థాయిలో కె.వి.పికి ప్రాధాన్యతనిచ్చిన వై.యస్ పట్ల ఆయన చూపిస్తున్న విశ్వాసం ఏమిటి...?

వై.యస్ హయాంలో ఆయన తరువాత కె.వి.పి తమ నాయకుడని చెప్పి "దుర్గాపామ్ స్ప్రింగ్స్"లో ఆయన నీడ కోసం పడిగాపులు కాసిన నేతలంతా ఇప్పుడు వై.యస్‌ను తీవ్రంగా దూషిస్తుంటే ఈ కె.వి.పి ఏంచేస్తున్నాడు. తన శరీరాన్ని, తన దేహాన్ని, తన హృదయాన్ని తూట్లు పొడిచేస్థాయిలో తన అనుయాయులే విమర్శనాస్త్రాలు సంధిస్తుంటే ఈ ఆత్మ ఎందుకు నోరు మెదపడంలేదు...? ఈ నీడ ఎందుకు స్పందించడంలేదు...?? ఈ ఊపిరి ఎందుకు అడ్డుకోవడంలేదు...?ఇవి అందరిని తొలిచేస్తున్న అనుమానాలు. ఎవ్వరికి అర్థంకాని పరిణామాలు. తన కుటుంబాన్ని సైతంకాదని కొన్ని సందర్భాల్లో తాను గుడ్డిగా నమ్మిన మిత్రుడిని సపోర్ట్ చేసిన వై.యస్ రుణం తీర్చుకునే తీరిదేనా...?

వై.యస్. కష్టంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ, ఆయన ఆశీస్సులతో ఎం.ఎల్.ఏలుగా గెలిచిన నాయకులు, ఆయన అండతో మంత్రులుగా మారి కోటీశ్వర్లుగా అవతరించిన నేతలు ఈరోజు తమ నోటికొచ్చినట్లు ఆయన గురించి మాట్లాడుతుంటే, కె.వి.పి, ఎందుకు పెదవి విప్పడంలేదు. వై.యస్ కుటుంబాన్ని కాంగ్రెస్ నుండి గెంటేస్తే అదే కాంగ్రెస్‌ను పట్టుకుని ఈయన ఎందుకు వ్రేళ్లాడుతున్నట్లు....? ఎవరెన్నన్నా, ఎవరేమన్నా, తనకేమీ వినిపించలేదన్నట్లుగా వున్న ఈయన్నేనా రాజశేఖరరెడ్డి అంత గుడ్డిగా నమ్మింది...? పోయినవాడు ఎలాగో పోయాడు, తాను బాగుంటే చాలనుకుంటున్నట్లుగా ప్రవర్తిస్తున్న ఈ వ్యక్తినేనా మహానేత ప్రేమగా "క్యాప్టన్" అని పిలుచుకుంది. ఫలానా వారిని నమ్మొద్దు, ఫలానా వ్యక్తికి సహాయం చేయొద్దు అని తాను చెప్పేవాడినంటూ నేడు ఆ కుటుంబానికి, చనిపోయిన తన ప్రాణమిత్రుడికే నమ్మకద్రోహం చేస్తున్న ఈ మనిషినేనా ఆ ప్రజానాయకుడు ముఖ్యసలహాదారుడిగా నియమించుకొంది.....? ఇవన్నీ వై.యస్ అభిమానులను తొలిచేస్తున్న ప్రశ్నలు. తన మౌనరాగాన్ని కె.వి.పి వీడాలి. ప్రజలముందున్న ఈ అనుమానాలని ఆయనే నివృత్తిచేయాలి. ఇది వై.యస్ ఆత్మీయుల కోరిక, వై.యస్‌ను నమ్మిన, నేడు ఆ కుటుంబాన్ని నమ్ముకున్న ప్రజల ఆకాంక్ష...!

PDF Compressor Free Version



# మహారాష్ట్ర భూకంపం

## ఇదీ నా కథ - 46 (1924 - 2011)




తర్వాత విజయభాస్కర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగానే 1994వ సంవత్సరం డిసెంబరులో జనరల్ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రతిపక్ష హోదాకు కూడా నోచుకోకుండా దారుణంగా ఓడిపోయింది. తెలుగుదేశంపార్టీకి మెజార్టీ వస్తున్నదని తెలియగానే నేను ఎఫ్.డి.సి.ఛైర్మెన్ పదవికి రాజీనామా చేశాను.

## డైరెక్టర్ గుణశేఖర్ కథ

అది 1994వ సంవత్సరం. నేను శబ్దాలయ నుండి కారులో వెళ్తుండగా మా గేటు దగ్గర ఒక అనామకుడు నిల్చొని నాకు నమస్కారం పెట్టాడు. నేను కారు ఆపి నీ పేరేమిటి అన్నాను. నా పేరు గుణశేఖర్ సార్. నేను రామ్‌గోపాల్‌వర్మ గారి దగ్గర అసోసియేట్‌గా పనిచేశాను. తెలుగులో రెండు చిత్రాలు డైరెక్టు చేశాను. కాని అవి నన్ను నిరుత్సాహపరిచాయి. దాంతో ఏ నిర్మాత నాకు అవకాశం ఇవ్వలేదు. తిరిగి ఊరికి వెళ్ళలేక కొంత మంది మిత్రుల సహాయంతో నలభైలక్షల్లో 'సొగసు చూడతరమా' అనే చిత్రం తీశాను. ఆ చిత్రాన్ని మీకు చూపించాలని వచ్చాను అన్నాడు. పేరు చాలా నావల్టీగా వుంది. కాని నేను చూసినందు వలన నీకు కలిగే లాభమేమిటి? అన్నాను.

ఫిల్మ్ పరిశ్రమలో మీ మాటకొక విలువ వుంది సార్. మీరు చూసి బాగుందని నలుగురితో చెప్తే చాలు నాకు మేలు జరుగుతుంది. దయచేసి ఈరోజు కానీ, రేపుగానీ ఒకసారి పిక్చర్ చూడండని ప్రాధేయపడ్డాడు. నేను మరుసటి దినం రామానాయుడు స్టూడియోలో అతనితో కలిసి పిక్చర్ చూశాను.

నాకు ప్రతి ఫ్రేమ్‌లోనూ డైరెక్టర్ ప్రతిభకనిపించింది. ప్రదర్శన ముగిశాక పిక్చర్ చాలా గొప్పగా వుంది. దర్శకుడుగా నీకు మంచి పేరొస్తుంది. కాని ఆర్థికంగా ఎంత వరకు విజయం సాధిస్తుందో చెప్పలేనన్నాను. ఆర్థిక విజయం తర్వాత ముందు పిక్చర్ విడుదలైతే చాలు. దయచేసి ఆ విషయంలో మీ అండ నాకుండాలి అన్నాడతను.

నేను కొందరు బయ్యర్స్‌తో చెప్పి విడుదల విషయంలో నా వంతు సాయం చేశాను. దర్శకుడుగా అతనికి మంచి పేరొచ్చినా చిత్రం మాస్‌ను ఆకట్టుకోలేక పోయింది. ఐనా అతని మీద నాకున్న అభిప్రాయం ఏ మాత్రం తగ్గలేదు.

తర్వాత ఒకరోజు గుణశేఖర్ మా ఆఫీసుకు వచ్చి మన బ్యానర్లో నాకొక అవకాశమివ్వండని బ్రతిమాలాడు. అలాగే ఇస్తాను. నీ దగ్గరేదైనా మంచి సోషల్ సబ్జెక్టుంటే తీసుకురా అన్నాను. అతను థ్యాంక్యూ సార్ అంటూ వెళ్ళిపోయాడు.

తర్వాత నాలుగు రోజులకే నా వద్దకు వచ్చి సార్! నేను బాగా ఆలోచించాను. సోషల్ పిక్చర్ కన్నా పిల్లలతో రామాయణం నిర్మిద్దామన్నాడు. నేను ఆలోచనలోపడ్డాను. మర్నాడే మద్రాసు వెళ్ళి కె.యస్.ప్రకాశ్‌రావుగారిని కలిశాను. ఆయన అంతకు ముందు పిల్లలతో 'బూరెల మూకుడు', 'కొంటె కృష్ణుడు', 'రాజయోగం' అన్న మూడు కథలను కలిపి 'బాలానందం' అన్న పేరుతో స్వీయ దర్శకత్వంలో ఒక చిత్రం నిర్మించి వున్నారు. గుణశేఖర్ ప్రపోజల్ ఆయనకు చెప్పి సలహా అడిగాను. ప్రపోజల్ మంచిదే. పిల్లలతో 'రామాయణం' తీస్తే చూస్తారా! లేదా! అన్న సందేహం మీకక్కరలేదు. ఈ కాలం పిల్లలు చాలా తెలివైనవాళ్ళు దర్శకుడు గట్టివాడైతే పిల్లలు ఏ పాత్రనైనా అవలీలగా పోషించగలరు.

ఐతే పిల్లల చిత్రానికి స్టూడియోల్లో వున్న సెట్స్ ఏవీ పనికిరావు. ఆభరణాలు, ఆసనాలు, దుస్తులు వగైరాలన్నీ పిల్లలకు సరిపడే విధంగా ప్రత్యేకంగా తయారుచేయించవలసిందే! బడ్జెట్ విషయం మీరు చూసుకోండని సలహా ఇచ్చారు ప్రకాశ్‌రావు గారు.

నేను తిరిగి హైదరాబాద్ చేరుకోగానే గుణశేఖర్‌ను ఆర్ట్ డైరెక్టర్ భాస్కర్‌రాజును పిలిపించి ప్రకాశ్‌రావుగారు చెప్పిన వివరాలన్నీ చెప్పి



సినీనటి వైజయంతిమాలతో డాక్టర్ యం.యస్.రెడ్డి

బడ్జెట్ ఎంత అవుతుందన్నాను. పిల్లలెవరికీ పారితోషికం ఇవ్వవలసిన అవసరం లేదు కాబట్టి ఖర్చు ఎనభై లక్షలకు మించదన్నాడు గుణశేఖర్. అతనామాట చెప్పినా నేను కోటి రూపాయలు వెచ్చించేందుకు సిద్ధపడ్డాను. సంగీత దర్శకుడుగా మాధవపెద్ది సురేష్‌ను బుక్ చేశాను. ఛాయాగ్రాహకుడు జోసఫ్. సంభాషణల రచయిత ఎం.వి.యస్.హరనాథరావు. ఇక మిగిలింది నటీనటుల ఎంపిక పౌరాణిక చిత్రాల్లో నటించాలంటే ముఖ్యంగా పిల్లలకు ముఖ వర్చస్సు ప్రధానం. అలాంటి పిల్లల కోసం హైదరాబాద్‌లోని కాన్వెంటు స్కూళ్లన్నీ గాలించి రాముడు, లక్ష్మణుడు, సీత, రావణాసురుడు తప్ప మిగిలిన పాత్రలన్నింటికీ బాలబాలికలను ఎన్నిక చేశాం. ముఖ్యంగా 'రాముడు' పాత్రను సమర్థవంతంగా పోషించ గల అబ్బాయి ఎక్కడ దొరుకుతాడని నేను ఆలోచనలో పడ్డాను.

ఒకరోజు త్యాగరాయ గానసభలో ఎన్.టి.రామారావుగారి మనవడు తారక్(హరికృష్ణ కొడుకు) నృత్య ప్రదర్శన చూశాను. అతని ప్రతి కదలికలోనూ, హావభావాల్లోనూ నాకు రామారావుగారు కనిపించారు. మర్నాడు వాళ్ళమ్మకు ఫోన్ చేసి నేను పిల్లలతో 'రామాయణం' తీస్తున్నాను. ఆ చిత్రంలో రాముడి పాత్రకు మీ అబ్బాయి పనికొస్తాడేమో చూస్తాను రేపు ఉదయం బాబునొకసారి శబ్దాలయకు పంపించండి అన్నాను.

మరుసటి రోజు నేనూ, గుణశేఖర్ ఆఫీసు ముందున్న గదిలో కూర్చొని ఏదో చర్చించుకొంటుండగా 'తారక్' ఆటోలో గేటు వద్ద దిగి నేరుగా నడిచి మా వద్దకు వచ్చాడు. ఆ నడకలో ముగ్ధమోహనాకారుడైన రాముడు నాకగుపించాడు.

నా పేరు తారక్ సార్. మమ్మీ చెప్పింది-మీరు రమ్మన్నారని. రాముడు వేషంకోసం, దయచేసి మీరు అవకాశమిస్తే నేను మా తాతగారిలాగా నటిస్తానన్నాడు. ఆ సంగతి తెలిసే నిన్ను పిలిపించాను. మా పిక్చర్లో నువ్వే రాముడివి. వెళ్ళి మీ మమ్మీకి చెప్పు అన్నాను.

తారక్ థ్యాంక్యూసార్ అంటూ నా పాదాలకు నమస్కరించి వెళ్ళిపోయాడు. సీతను, లక్ష్మణుడిని నేను చూస్తాను. రావణాసురుడి పాత్రకు ఎవరైతే బాగుంటుందో నువ్వు చూడని గుణశేఖర్‌కు చెప్పాను. తర్వాత సుప్రసిద్ధ నాట్యాచారిణి రాజేశ్వరీ సాయినాథ్ ఇంటికి వెళ్ళి నృత్యం చేస్తున్న అమ్మాయిల హావభావాలను నిశితంగా పరిశీలించాను. అందరిలో 'స్మితా మాధవన్' అనే అమ్మాయి రాముణ్ణి మించిన సీతగా నాకనిపించింది. మర్నాడు నేను వాళ్ళింటికి వెళ్ళి నా మనస్సులోని అభిప్రాయాన్ని చెప్పగానే అమ్మాయితో పాటు ఆమె తల్లిదండ్రులు కూడా సంతోషంతో అంగీకరించారు. లక్ష్మణుడు పాత్రకు 'నారాయణ నిశ్చల్' అనే అబ్బాయిని నేనే ఎన్నిక చేశాను. ఇక మిగిలింది రావణాసురుడి పాత్ర.

ఒకరోజు గుణశేఖర్ 'కొడాలి స్వాతి' అనే అమ్మాయిని నా వద్దకు తీసుకవచ్చి రావణాసురుడి పాత్రకు ఈ అమ్మాయి బాగుంటుంది సార్ అన్నాడు. అయినా నేనంత సాహసంచేయలేక అమ్మాయిని ఫోటో తీయించాను. ఆ ఫోటో ఆధారంగా ఆర్ట్ డైరెక్టర్ భాస్కర్‌రాజు రెండురోజుల్లో రావణాసురుడి గెటప్‌ను రేఖా చిత్రంగా రూపొందించాడు. ఆ చిత్రం చూడగానే నేను మారు మాట్లాడకుండా ఒప్పుకున్నాను. అంతటితో నటీనటులు ఎంపిక పూర్తయింది. తర్వాత పిల్లలందరికీ పాత్రోచితమైన దుస్తులు, ఆభరణాలు, తయారు చేయించే బాధ్యతను ఆర్ట్‌డైరెక్టర్ భాస్కర్‌రాజుకు అప్పగించాను.

## డాక్టరేట్ స్వీకారం

అప్పుడు మర్రి చెన్నారెడ్డిగారు తమిళనాడు గవర్నర్‌గా వున్నారు. ఒకరోజు అన్నామలై యూనివర్సిటీ నుండి నాకు డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు ఒక లేఖ వచ్చింది. ఆ వార్త బైటికి పొక్కగానే హైదరాబాద్ నగరంలో సాంస్కృతిక బంధుగా పేరు మోసిన సారిపల్లి కొండలరావు నాకు ఫోన్ చేసి మీ ఆనందంలో పాలుపంచుకొనేందుకు నేను కూడా చిదంబరం వస్తానన్నారు. ఇద్దరం కలిసి తేది.25.10.1995 ఉదయం చిదంబరం వెళ్ళాం.

(ఇంకా వుంది)

# అంబేద్కర్‌కు ఘన నివాళి

బడుగువర్గాలకు బాసటగా నిలిచి, వారి అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడిన భారతరాజ్యాంగ నిర్మాతల మండలి అధ్యక్షుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 122వ జయంతి ఉత్సవాలు ఈనెల 14న వాడవాడలా వేడుక చేశాయి. నెల్లూరు వి.ఆర్.సి.సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డి, లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు నర్రా శ్రీధర్‌లు పూలమాలలువేసి నివాళులర్పించారు. నెల్లూరు కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే పరసారత్నం, గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్, ఎ.జె.సి. లక్ష్మీకాంతం, డి.ఆర్.ఓ రామిరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు వై.విశ్వమోహన్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి డా॥ సోమయ్య, డి.ఆర్.డి.ఎ పి.డి వెంకటసుబ్బయ్య, ఐటిడిఏ పి.డి వెంకటేశ్వర్లు మొదలగువారు పాల్గొన్నారు. విఆర్సీ సెంటర్‌లోగల అంబేద్కర్ విగ్రహానికి వైయస్సార్ కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎం.పి మేకపాటి రాజమోహన్‌రెడ్డి పూలమాలలతో అలంకరించారు. వైయస్సార్ సీపీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నాయకులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ అనిల్‌కుమార్‌యాదవ్, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ బండ్ల అనిత, నగర కన్వీనర్ ఆనం వెంకట రమణారెడ్డి, జడ్పీ మాజీ ఛైర్మెన్ డాక్టర్ బాలచెన్నయ్య మొదలగువారు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్


నెల్లూరు కపాడిపాళెంలో వున్న విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పి.అనిల్ కుమార్‌యాదవ్ పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అరవ ఆనంద్‌బాబు, బాలప్రసాద్, జె.జె.సత్యనందంలు పాల్గొన్నారు. జిల్లా బి.జె.పి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించి దొడ్ల వేణుగోపాల్, పరశురామ్, రాయవరపు హరి తదితరులు నివాళులర్పించారు. జిల్లా కోర్టు ఆవరణలో నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆయన చిత్రపటానికి పుష్పాలంకరణచేసి ఆయన గురించిన విశేషాలను తెలియ పరిచారు. రాయపు దళితకాలనీలో విగ్రహానికి నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి ఘనంగా నివాళులర్పించి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నగరంలోని, గ్రామీణం లోని వివిధ పాఠశాలల్లో బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఈ ఏడాది విశేషంగా జరిగాయి. నగరంలోని అన్ని ప్రాంతాల్లో కూడా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.




PDF Compressor Free Version



## కల్యాణశుభం



మాజీఎమ్మెల్యే జె.కె.రెడ్డి, ప్రముఖ దాత జె.యస్.రెడ్డిల సోదరులు జక్కా శివనారాయణరెడ్డి - శ్రీమతి లక్ష్మీప్రసన్నల కుమార్తె శ్వేత - అర్జున్ (హైద్రాబాద్ వాస్తవ్యులు డాక్టర్ చింతపర్తి ఓబుల్‌రెడ్డి-హేమలతల కుమారుడు)ల వివాహం ఏప్రియల్ 15న నెల్లూరులోని కస్తూరిదేవి గార్డెన్స్ నందు వైభవంగా జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' శుభాశీస్సులు.



ఈ నెల 15వ తేదీన నెల్లూరులోని వై.యం.సి.ఏ గ్రౌండ్ వద్ద సింహపురి రజకసమాఖ్య కమ్యూనిటీహాలుకు శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, మాజీమేయర్ భానుశ్రీ, చేవూరు దేవకుమార్‌రెడ్డి తదితరులు

### ఘంటసాల కాంస్య విగ్రహ ఆవిష్కరణతో

# నెరవేరనున్న బాలు ఆకాంక్ష...





తెలుగు ప్రజలు, తెలుగు నేల గర్వించదగ్గ సంగీతసాగరం ఘంటసాల వెంకటేశ్వరరావు. ఆయన పాట ఏరోజు విన్నా విన సొంపుగానే వుంటుంది. ఎప్పటికప్పుడు వినాలనిపిస్తూనే వుంటుంది. ఈ తరం తెలుగుప్రేక్షకులకు చాలామందికి ఘంటసాల పాట ఎలా వుంటుందో తెలుసు, ఆయన రూపమెలా వుంటుందో తెలియదు.

తన పాటలతో తెలుగు సినీజగత్తును మత్తులో ముంచిన ఆ స్వరమహనీయుడిని నాటితరం, నేటి తరమే కాదు, భావితరాలు కూడా గుర్తుంచుకోవాలి. ఆయనను సదా స్మరించుకుంటుండాలి. ఈ ఆశయంతోనే నెల్లూరుజిల్లాలో ఎన్నో సేవాకార్యక్రమాలకు సారథిగా, వారధిగా నిలుస్తున్న ప్రముఖ సేవాతత్పరులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన సొంత ఖర్చుతో నెల్లూరులోని సంగీత, సాహిత్య, కళా ప్రదర్శనలకు నిలయమైన కస్తూర్బా కళాక్షేత్రంలో ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, 2011 ఏప్రియల్ 14వతేదీన అంటే సరిగ్గా ఏడాది క్రితం గానగంధర్వ పద్మశ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం దీనిని ఆవిష్కరించారు. అప్పుడే ఘంటసాల కాంస్యవిగ్రహాన్ని ఏర్పాటు చేసివుంటే బాగుండేదని బాలు తన మనసులోని భావాన్ని బయటపెట్టారు. ఈ మాటను అప్పుడే తన చెవికి, మనసుకు ఎక్కించుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పందించి ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. వేమిరెడ్డి కృషితో, దాతృత్వంతో ఇప్పుడు కస్తూర్బాకళాక్షేత్రంలో నిలువెత్తు ఘంటసాల కాంస్యవిగ్రహం ఏర్పాటైంది.

ఘంటసాల కాంస్య విగ్రహాన్ని ఈ నెల 22వ తేదీ సాయంత్రం 6.30గంటలకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, నగరఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి బి.రామిరెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ టియస్ఆర్ ఆంజనేయులు విశిష్ట అతిథులుగా పాల్గొననున్నారు. నెల్లూరుజిల్లా సంగీత కళాకారులకు కానుకగా ఘంటసాల జ్ఞాపకాలను నెల్లూరీయులకు శాశ్వతంచేసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి 'లాయర్' అభినందనలు.









Edited, Published, Printed & owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY**, Executive Editor-**G.SREENIVASULU REDDY**.